Regd. No. H.NL. 18

ఏడుప్రతి 60 పైసలు

30–10–1981 శుక్రవారం

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 44

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కులిస్టులు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో ఉద్యోగముల కాపీలు తీయబడును.
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్ : 640

RAYMOND'S
SUITINGS
- AUTH. DEALERS -
modern stores
TRUNK ROAD, NELLORE
PHONE : 421, 1553

కాంగ్రెస్ అధ్యక్షపదవి రాగానే విజృంభించిన కోన ప్రభాకరరావు ప్రస్తుతం మౌనానందస్వాములుగామారి, అంగుష్ఠ పరిమాణుస్త్రైనారు. పెంపులు తప్పినవారి స్థితి యింతే.

o o o

అమె విచిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తున్నది. ఇటీవలనే శ్రీ సంక్షేమశాఖ డైరెక్టరుగా వుంటున్న కృష్ణకుమారిని తొలగించి, రెవిన్యూశాఖకు చెందిన రిటైర్ కాబోతున్న ఐ. ఎ. ఎస్ ఉద్యోగి శ్రీనివాసాను డైరెక్టర్‌గా నియమించారు.

శ్రీ సంక్షేమశాఖ సమస్యల పట్ల కు అవగాహన అయినట్లుగా పురుషులకు తెలియును లక్ష్మీకాంతమ్మ వున్న కాలంలో ఈ శాఖకు గుర్తింపు వచ్చింది, అలాంటిది సంవత్సరం నుండి వున్నా కేవలం అలంకారప్రాయంగానే వున్నారు. ఎవ్వరు చూసినా పరిపాలనను చట్టూ ప్రదక్షిణలు చేయడంతప్ప, విజయలక్ష్మికి మరో కార్యక్రమం వున్నట్లులేదు. ఇటీవల విజయలక్ష్మి వంటి రాజకుమార్తెలు ఏమి చేయగలరు?

o o o

పత్రికలలో హఠాత్తుగా ఒక వార్త వచ్చింది. పుట్టపర్తి సాయిబాబా యూనివర్సిటీ ఏర్పడిందట. అంటే రాష్ట్రానికి మరో విశ్వవిద్యాలయం వచ్చిందన్నమాట. లోకాన్ని అనేకవిధాల మోసగిస్తున్న బాబాల మాయాజాలంలో యిది మరొకటి.

కోన వారు మౌనానందస్వాములయ్యారేమి?

అందువల్ల కొత్తగా ఎవరంటే ముందుగా క్రింద చెప్పాలి. అందుకు ఉదాహరణగా మన రాష్ట్ర ప్రభుత్వ శ్రీ సంక్షేమశాఖ మంత్రి విజయలక్ష్మిని పేర్కొనవచ్చు. రాజా జానియర్‌గా వుంటూ, ఎటువంటి పాలనానుభవంలేని యువతిని కేబినెట్ హోదాలో మంత్రిచేస్తే, లోగడ కావలసినవారిలో శ్రీ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా నునే నియమిస్తామని హామీ యిచ్చిన విషయం విజయలక్ష్మి మరచిపోయింది. తిరా తొలగించిన కృష్ణకుమారి హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నది. పైగా ఆమెకు సంబంధించిన మూడేళ్ళ కాన్ఫిడెన్షియల్ ఫైల్స్ గల్లంతు అయ్యాయి!

ఈమె కేరళ పర్యటనకు వెళ్ళి దేవాలయాలన్నీ దర్శించివచ్చింది. అక్కడ అభివృద్ధి కార్యక్రమాలమాట ఎలావున్నా తాను మాత్రం కేరళలో రాజవంశీకులను కలసి, తామూ రాజవంశీకురాలనని ప్రచారం చేసుకున్నది. ఈమె మనరాష్ట్రంలో అన్నివిధాలా వెనుకబడివున్నారు. అలాంటివారికి

కొన్నాళ్ళక్రితం యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్‌వారు పుట్టపర్తి కళాశాలకు అటానమస్ స్థాయి యివ్వవచ్చునా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు. దీనిని ఇంగ్లీషులో డీమ్డ్ యూనివర్సిటీ అంటారు. అంటే ఒక కళాశాలకు స్వయం ప్రతిపత్తిని యివ్వడ

-కొరవ 8 వ పేజీలో

మంత్రిణి విజయలక్ష్మి వింత ప్రవర్తన!

*

సాయిబాబా మాయాజాలం- పుట్టపర్తిలో విశ్వవిద్యాలయం

*

అధికారుల మోసం- రీడర్స్ డైజెస్ట్ వ్యాసం!



సహృదయుడు, కార్యదీక్షాతత్పరుడు
గూడూరు కమీషన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

శ్రీయుతులు

చదలవాడ రాధయ్య

చెన్నూరు విశాల పరపతి సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనసందర్భంలో వారిని అభినందిస్తూ

పరిచిల్లీసు ట్రేడింగ్ కంపెని
రాయల్ ట్రేడింగ్ కంపెని
శ్రీ వెంకటేశ్వర చిల్లీసు కంపెని
శ్రీ వెంకటలక్ష్మి చిల్లీసు కంపెని
శ్రీ పెద్దిశెట్టి సత్యనారాయణ
శ్రీ సీతారామ చిల్లీసు కంపెని

చీకట్లో చిందులాడుతున్నాం- ఇక వెలుగులోకి నడవాలి!

కేరళ ప్రభుత్వాన్ని పడగొట్టలేదు. పడగొట్టవలెననే సంకల్పం లేకపోదు; ఆ సంకల్పం నెరవేరడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఇంతలో ఆ ప్రభుత్వమే పడిపోయింది. కారణం? అంతరంగికమైన కల్లోలం.

ఇది మూడవ ఎర్రటి మంత్రివర్గం. మొదటిది ఒక 'ప్రజాస్వామ్యం' వ్యవస్థ పరిమితిలోనే అవతరించింది. రెండవది, పరిపాలనలో దిక్కులేనిదై గందరగోళం మూలాన పేకిపోయింది. మూడవది అంతరంగికమైన కల్లోలంద్వారా అంతర్ధానమైనది.

అటువంటి, పశ్చిమబంగాళంలో, త్రిపురలో వుండే ఎర్రటి రాష్ట్రప్రభుత్వాలకు మైకం దిగిపోవలసిన సమయం వచ్చిందని అనుకోవడని మార్క్సిస్టుపార్టీ నాయకులైన రామమూర్తి లాంటివారు చెబుతున్నారు. అంతేగాక, కేరళలోని రాష్ట్రీయ స్వయంసేవక సంఘంతో సంబంధాన్ని మార్క్సిస్టులు కలిగివుండేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ఈ పని ఎన్నాళ్లో చేయవలసింది

చండి జగన్నాథం

అసలీ గందరగోళానికి కారణమేమిటి? మన జాతీయోద్యమం గాంధీ యుగంలో మహత్తరశక్తిని చేకూర్చుకున్నది. కాని, కడకు గాంధీ తత్వంకూడా మిగలకుండా గంగలో కలిపేశాము. మళ్ళీ ఒకసారి అందరూ కలిసి దేశపరిస్థితిని పరిశీలించుకుని, ఆ గాంధీ బోధను స్మరించి, సహనాన్ని- సత్యాగ్రహాన్ని కలిపి మన పతనంలోకి మళ్ళుకుంటేనూ, ఈ దేశానికి అచిరకాలంలో ఉజ్జ్వలమైన భవిష్యత్తున్నది

గాంధీ తనను అనుసరించమని కోరలేదు; ఆ స్పిరిట్ మనలో కొనసాగివుంటే అనేక మార్పులొచ్చేవి. అనేక ప్రజాశక్తులను జాతీయోద్యమంలోకి తెచ్చుకొని పోరాడి, స్వరాజ్యాన్ని 'అప్పగించండి' చేయవలసిన అవసరంలేకుండా స్వశక్తిమీదనే ఆధారపడి తెచ్చుకొని, దేశాన్ని చక్కదిద్దుకునేవారము. కాని ఎవరికివారే తీస్‌మార్‌ఖాన్ (పహిల్వాన్) అనుకుని అంతాకలిసి దేశాన్ని వ్యక్తావాటికగా తయారుచేశారు.

ఆ బావిలోనుంచి మళ్ళీ దేశం ఏకో విధానలేదింది. అప్పుడైనా మనకు బుద్ధి వచ్చిందా? రాలేదు. చేతికిదిక్కినదాన్ని చీల్చిచెండాడడం ప్రవృత్తిగా మారింది. ఆ యుగమూ, ఈ యుగమూ, ఒకటేటోదు? తనకు తెలియదు, ఒకరుచెబితే వినరు- మిగిలినవన్నీ మంచి లక్షణాలే, ఏం ప్రయోజనం?

అన్నిపక్షములందలి త్యాగశీలురు, ప్రజల సమోవాకములందుకొన్న నాయకులు, సేవాపరాయణులైన కార్యకర్తలు, ఒక్కసారి పరిశీలించుకోండి చరిత్రను. మనమేమి సాధించాము?

దేశానికి రెండుపార్టీలే ఎక్కువ సమష్టిగా అందరూ ఏకజాతీయ ప్రభుత్వ క్రింద దేశాన్నిపరిపించి, ఆ పిమ్మట సమ్మమైన కారణాలవలన రెండుగా ఏర్పడి దేశాన్ని పరిపాలించుకోవడం ఉత్తమంగా వుండేది.

ఇప్పటికైనా మించిందిలేదు. పడగొట్టే తత్వాన్ని విస్మరించండి. నిర్మించేతత్వాన్ని విప్పుకోండి.

పాతరాజులస్థానే కొత్తరాజులొచ్చారు పాత జమీందారులుపోయి కొత్త జమీందార్లొచ్చారు, పాతదొరలుపోయి కొత్తదొరలు వచ్చారు, ఏందారీ లేదుగాని వారిని

—కొరవ 10 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ
నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలలోని
విద్యుత్ వినియోగదారులకు

- ప్రకటన -

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థవారు గృహోపయోగ, గృహేతర మరియు వ్యాపారపు వినియోగదారులకు 1—11—81 తేదీ నుండి, అనగా నవంబరు '81 మాసం నుండి క్లాక్ పద్ధతిలో బిల్లులివ్వ ఏర్పాటు చేసినారు. ఈ పద్ధతి క్రింద ప్రతినెల బిల్లులు విడిగా యివ్వబడవు ప్రతి వినియోగదారునికి నెలసరి చెల్లించవలసిన మొత్తము, యితర వివరములుగల కార్డులు సరఫరా చేయబడును. ఈ పథకమునకు సంబంధించిన వివరములు తెలుపు నోటీసులు ప్రతి వినియోగదారునికి త్వరలో యివ్వబడును

పైన వివరింపబడిన తరగతులకు చెందిన వినియోగదారులు ఈ క్రొత్త పథకమును విజయవంతముగా అమలుపరచుటలో తమ సహకారమును అందజేయవలసినదిగా కోరబడుచున్నారు.

కె. శివప్రసాద్‌గుప్త
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ సర్కిల్ - నెల్లూరు

నెల్లూరు
తే 20-10-81 దీ

సాదత్ హత్య- అమెరికా పరువు గంగలో కలిసింది!

ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ హత్య, అమెరికాకు తీవ్రనొప్పిగా పరిణమించింది. సాదత్ వ్యక్తిగతరక్షణ బాధ్యతను అమెరికా స్వీకరించింది; దానికోసం ఈజిప్టుచేత 200 కోట్లరూపాయల ఖర్చు కూడా చేయించారు. అత్యాధునిక సాధనాలు, శిక్షణపొందిన రక్షణాధికారులు, అమెరికా గ్రద్దకన్ను గూఢచారిత్వం.... ఇన్ని వుండికూడా సాదత్ హత్యకు గురి కావడం, అమెరికాకు అవమానమేకదా! అవమానంతో ఆగేపనికాదిది. ఈసంఘటనతో అమెరికాను నమ్ముకొనివున్న ఇంకొందరు రాజ్యాధినేతలు ఆనుమానంలోపడ్డారు. వారిలో విశ్వాసం పునరుద్ధరించడమే ఇప్పుడు అమెరికాకు తీవ్రనొప్పి విషయం. గంగలోకలిసిన పరువును గట్టుకు ఎట్లాతేల్చుకుంటుందో చూడాలి.

గ్రీస్‌లో సోషలిస్టులు- అమెరికా సహిస్తుందా?

రెండవ ప్రపంచయుద్ధంతర్వాత తొలిసారిగా గ్రీస్‌లో సోషలిస్టులు అధికార పీఠం అధిష్ఠించారు. నాటోదేశాలలో ప్రబలుతున్న అమెరికా వ్యతిరేకతకు యిది నిదర్శనం. ఫ్రాన్సులోకూడా సోషలిస్టులే గద్దెనెక్కారు.

ఈ పరిణామాన్ని అమెరికా సహిస్తుందా? తమ గుత్తాధిపత్యం క్రిందవున్న ప్రాంతంలో ఎర్రదళం దూరకపోవడాన్ని ఒప్పుకోగలదా? అసాధ్యం అంటున్నారు పరిశీలకులు. ప్రతీకారంగా ఏదో ఒక రూపంలో గ్రీస్‌ను యుద్ధంలో ఇరికించే ప్రయత్నంలో వుందట అమెరికా ఇప్పుడు.

ఈవారం....

పార్లమెంటు

పార్లమెంటు శీతాకాల సమావేశం నవంబరు 23 తేది ప్రారంభమవుతుంది; శీతాకాలమైనా వేడిపుట్టించేంత గరమ్ గరమ్‌గా వుండబోతుంది. పంజాబ్ వంటి సంఘటనలతో:

తిరుమలలో ఎండతో నీళ్ళుకాస్తారు

తిరుమలలోని ధర్మసత్రాలలో ఎండతో నీళ్ళుకాచే ప్రయత్నం చేయబోతున్నారు. ప్రపంచ ఇంధనరంగంలో విప్లవం సృష్టించిన సౌరశక్తిని ఈ సత్రాలలో ప్రయోగాత్మకంగా వినియోగిస్తారట.

—కొరవ 10 వ పేజీలో



విజయ్ వాటర్ హీటర్స్
మరియు
అప్లయన్సెస్



సేల్స్ అండ్ సర్వీసు
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు.
ఫోన్స్ : 1212 అండ్ 78

మళ్లీ నిర్బంధాలు!

రైతంటే ప్రభుత్వానికి ఎప్పుడూ శీతకన్నే. రైతంటే మాటలలో ప్రేమానురాగాలు వలకబోస్తారు; చేతలలోకి వచ్చేప్పటికి మొహం చాటేస్తారు. వాస్తవంగా ఇంతకాలంగా జరుగుతున్నదిదే. రైతుకు ఉత్పత్తి ప్రకటించినట్లు నష్టపోతున్నారంటే అతిశయోక్తి కాదు.

రైతుకు దురాశలేదు, శ్రమకు, ఖర్చులకు తగిన ప్రతిఫలాన్ని ధాన్యం ధర రూపంలో అతను కోరుతున్నాడు. రైతులలో అల్పసంతోషి మరొకరు లేరు. ఈ సంవత్సరం ధాన్యం ధర పుట్టికి (850 కిలోలు) మామూలుకంటే రెండుమూడు వందల రూపాయలు ఎక్కువ అమ్మినవారికి నెల్లూరు రైతు వరమావందరికి దైవ దండం పెట్టారు;

ఈ దరవుంచేదారు, ఎక్కువ ఆవ వరంలేదుఅని అతను చెప్పాలని ప్రకటించారు. అంతకుమించి పేదవాడి వాదనలు అభిప్రాయపడ్డారు. నిజంగా ఈ సంవత్సరం వున్నది మిరి మిరిపించే ధర కాదు, గిట్టుబాటు ధర; అంతే మాత్రమే. అదనంగా రైతు సంతృప్తి చెందడంటే అతను దురాశావరుడు కాదనేది రుజువవుతుంది. అంతేకాదు; గతంలో తక్కువ ధరతో దివాలా తీసిన రైతుకు, ఈ సంవత్సరం ధర ఎక్కువని పించింది, దానిని ఆదరించింది. ఏ పారిశ్రామికుడో, ఏ వ్యాపారస్తుడో అయితే అతని ఆశకు పరిమితి వుంటుందా? ఎంతవచ్చినా అతనికి సంతృప్తి వుంటుందా?

కాని రైతుది అల్పసంతోషమే అయింది. కనీసం మామూలుగానైనా రైతు గిట్టుబాటుధర పొందడం ప్రభుత్వానికి కన్నుకుట్టినట్లుంది. గిట్టుబాటుధరకు ఏ అంతో ఇంతో అదనపు రవాణా దోహదమిచ్చింది దాన్ని నిషేధించింది ప్రభుత్వం. అంతేకాదు; రాష్ట్ర ప్రభుత్వం లెవీని రూపంలో వెలికి తీసే ప్రొక్యూర్‌మెంటు సహాయాన్ని కూడా పునరుద్ధరించవలసి ఆదేశించింది కేంద్రం. దీనిఫలితంగా ధాన్యం వ్యాపారం మందగించింది, ధర తగ్గిపోయింది. రైతుకు మళ్ళీ నిరాశ ఎదురౌతున్నది.

ఈ విషయంలో నేకాదు, అసలు ధాన్యం మద్దతుధర నిర్ణయించడంలో నే కేంద్ర ప్రభుత్వం రైతుకు ద్రోహం చేస్తున్నది. ఎంత ఆందోళనచేసినా, ఎంత గీపెట్టినా వ్యవసాయ లాభనష్టాలను గమనించలేక పోతున్నది; రైతుకు సాగు ఖర్చుతో చూడలేకపోతున్నది; గిట్టుబాటుధర నిర్ణయించలేకపోతున్నది. ఏ పారిశ్రామిక వస్తువు ధరలో నైనా ఖర్చులు, వడ్డీ, లాభం అన్నీ కలిసి వుంటాయి; అది ఎంత అవసర వస్తువైనా ప్రభుత్వం అధికను అనుమతిస్తుంది; ప్రజలనెత్తిన రుద్దుతుంది. ధాన్యం సంగతి, రైతువిషయం వచ్చే సరకు అన్యాయాన్ని అనుసరించడం. దీంతోవల్ల రైతుకొక్కడికే వాదార్యత, ఇంకొకరికోసం తాను నష్టపడడం, అన్యులపాలుగా వదలం, త్యాగాలు చేయడం రైతుకొక్కడికే కావాలా?

రైతుకు ధాన్యం ధర ఎక్కువకావాలనిలేదు, వ్యవసాయఖర్చులు తగ్గితే చాలు, తన అవసరవస్తువుల ధరలు ఆకాశాన్నంటకుండేచాలు. కాని ధాన్యంధరను కట్టడిచేసే ప్రభుత్వం, తక్కినవిషయాలను పట్టించుకోవడం లేదు. ఎరువుల ధరలను సంవత్సరానికి రెండుసార్లు పెంచుతుంది, ఆయిల్ ధర పెరగడం అనివార్యమంటుంది, గుడ్డ గోచి, మందు మాకు, చదువు సంధ్య .... ఒక్కటేమిటి, అన్నీ అందుబాటులో లేకుండా పోతుంది. ఆశక్తంగా చూస్తూ పు ఊరికే రైతుదాపు రైతుచే ... అన్నీనాదుకు. తీర్చేవాడుకు కనబడడంలేదు. హృదయవిదారకమైన విషయం ఇది.

వరిదుక్కంలో, హాయిగా వ్యవసాయం అహార సరఫరా కాలంలో రైతు పరిస్థితిని అర్థం చేసుకోగలిగినవాడి చేతిలో పుంచేతన్న రైతుగతి ఇంతే.

జుమారే లైబ్రరీ

పెట్టబడులు ఎత్తిపోయే దిగుబడి వస్తేనే తప్ప రైతు ఏమీ చెయ్యలేడు. ఇవతే ఆ నిషయం చెప్పింది: ప్రస్తుతానికి రైతు పట్ల సానుభూతి చూపి ముఖ్యమంత్రి అంజయ్యగారు ధాన్యం అంతర్రాష్ట్ర రవాణా పై దాదాపుగా కొనసాగేందుకు జోనన్ ఇప్పించేందుకు అవసరచర్యలు తీసుకోవడం అవసరం. ★

పోతన స్మారకం సాకుతో విదేశ పర్యటనలా?

వరంగల్‌లో పోతన స్మారకమందిరం నెలకొల్పదలచారట. మంచిదే ఇన్నాళ్ళకైనా మన రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగు సాహిత్య సంస్కృతులమీద భక్తి శ్రద్ధలు కలిగినందుకు సంతోషమే.

ఐతే ఈ స్మారక మందిరం సాకుతో జరగబోయే తతంగం చూస్తే ఈ పోతన భక్తుల విశ్వరూపం బయటపడ్తుంది. మందిర నిర్మాణానికి దేశ విదేశీ వాస్తు నిర్మాణాలన్నిటినీ శ్రద్ధతో అధ్యయనం చెయ్యాలట; అందుకు యిక్కడినుంచి సాంస్కృతిక వ్యవహారాల అధికారి ఇద్దరాలంతా కట్టగట్టుకొని విదేశాలు పర్యటించవలెనట.

వాస్తును ఎన్నిక చెయ్యడానికి ఈ బృందం విదేశాలు వెళ్ళాలా? విదేశ పర్యటకులకొరకు కుటీసాకగాక, వాళ్ళు నిజంగనే వాస్తువు ఎన్నిక చెయ్యడానికా వెళ్ళబోతున్నది? వాస్తును పరిశీలించడానికి ఎవరినైనా శిల్పకారుణ్ణి పంపిస్తే కొంత అర్థం వుంటుంది. కవి ఈ స్వాములు పోవడమంటే, దేశాలు చూచిరావడానికి తప్ప మరెందుకూకాదని తేటతెల్లమవుతోంది.

విదేశాలకు అత్యధికంగా ఎగుమతికాబడుతున్న
Kelvinator
రెఫ్రిజిరేటర్



SALES & SERVICE
సాయినాథా అండ్ కంపెనీ
ESTD 1939 ఫోన్: 78
ట్రంక్ రోడ్ - నెల్లూరు.

జనవాణి

ప్రభుత్వధనాన్ని ఈ విధంగా దుబారా చేస్తుంటే, జనం మూగగా భావించాల్సిందేనా?

నెల్లూరు —ఎం. వి. ప్రసాద్

హిందీ పండితుల పరీక్షలు

హిందీ పండితుల ట్రెయినింగ్ పరీక్షలు 1975 కు ముందు పాతనిబంధనల ప్రకారం జరిపేవారు. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం, స్కీము మార్చి పరీక్షలు జరుపుతున్నారు. 1975 కి ముందు పరీక్ష తప్పినవారికి పాత నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించడంలేదు. కొత్త నిబంధనల స్కీములో వ్రాయడానికి అనుమతించడంలేదు.

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షంగా నేనీ విషయం ప్రభుత్వానికి తెలియజేయగా, 1975 పాత నిబంధనల క్రింద పరీక్ష తప్పినవారికి 1981 డిసెంబరు, 1982 జూలైలో పరీక్షలు వ్రాయడానికి అవకాశాలు కల్పిస్తూ ఉత్తర్వు లిచ్చారు. పైగా, పరీక్షలు తప్పినవారికి, పాత పద్ధతిలో నామినల్ రోల్సు ప్రభుత్వమే దరఖాస్తులు పంపిందట.

కాబట్టి 1975 లో హిందీ ట్రెయినింగ్ పరీక్షలు తప్పినవారు వెంటనే రు 20 లు ఫీజుచెల్లించి, పైపరీక్షకు సిద్ధపడాలి.

—కొరవి కిషన్ పేట

CSH-I & CSH-5

జొన్న విత్తనములు

రైతుసోదరులారా! నాణ్యతకు - నమ్మకకు మారుపేరైన మా స్వంత తయారీఅయిన ప్రియా సి యస్. హెచ్.-I మరియు సి.యస్.హెచ్.-5 హైబ్రిడ్ జొన్న విత్తనములే నేనాడే మీపంటలను వెట్టించుచేయండి. ఇవి గవర్నమెంటువారిచే సర్టిఫై చేయబడి మొలకకుగాని స్వచ్ఛతకుగాని పూర్తి గ్యారంటీగలవి. మీప్రాంతీయ డీలరు నుగాని లేదా మమ్ములను నేరుగా కాని సంప్రదించండి.

త్వరలో నెల్లూరులోని స్టోన్‌హౌస్‌పేటయందు మాషోరూము ప్రారంభించబడునని గమనించ ప్రార్థన


ప్రియా సీడ్స్

23/28 ఏ. సి. నగర్ - నెల్లూరు.

- కృతజ్ఞత -

తే 25-10-1981 ది జరిగిన, ఇందుకూరుపేట కోఆపరేటివ్ రూరల్ బ్యాంక్ ఎన్నికలో

నిరామయ్యంగాక, నిమగుతెందక, వర్గవిభేదములు కృషిచేసి మా వర్గ విజయానికి తోడ్పడిన మాన్యులు, కాపరమండలి సభ్యులు



శ్రీ. గునుపాటి రామచంద్రా రెడ్డిగారికి,

సమితి అధ్యక్షులు ఆనం భక్తవత్సలు రెడ్డిగారికి

గ్రామపెద్దలకు, ఓటర్లకు ఓటరు మహాశయులకు, అభ్యర్థులకు, ఏకగ్రీవముగ ఎన్నుకొనిన డైరెక్టరుకు

హృదయపూర్వక నమస్కారములు

జొన్నలగడ్డ మురహరిరావు, బి. ఎ.
అధ్యక్షులు.

అనాటి బ్రిటిష్ అనుకూలుడు ఈనాడు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు!

పట్టుదలకు పేరుబడిన కోన అపర ఇస్రాయిల్ కాడుగదా?

ఒక వ్యక్తి ప్రవర్తన అవగాహన కావాలంటే అతని చరిత్ర క్షుణ్ణంగా తెలిసి వుండడం అవసరం. ఇది అందరికీ వర్తిస్తుంది. ప్రస్తుతం కోన ప్రభాకరరావు రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడుగా ఇవిధంగా నియమితులైనందున, హఠాత్తుగా ఆయనకు ప్రాముఖ్యత వచ్చిందికనుక ఆయనన్ను అర్థం చేసుకోడానికి పాఠకులు ఆయన పూర్వచరిత్రను జాగ్రత్తగా పరిశీలించాలి.

ప్రభాకరరావు బాపట్లకు చెందిన బ్రాహ్మణుడు. ఆయన తండ్రి పేరు లాయరు. బాపట్లలో హైస్కూలు చదువులు ముగించిన కోన, వ్యాయామంచేసి, "బాపట్లశ్రీ" అని పేరు పొందారు. కండలు తిరిగేట్లు కసరత్తులు చేశారు. బాపట్లలో శివాజీ వ్యాయామశాల స్థాపించారు. 1930 ప్రాంతంలో హైస్కూలు విద్యార్థిగా వుండగా అమ్మకంలో గ్రామాలు పర్యటించారు.

ఇంటర్మీడియట్ మద్రాసులోను, లాయర్ గా పనిచేసి తగినవిద్య పూనాలోను పూర్తి చేశారు. అయితే మొదటినుంచీ నాటకాలలో



అనురక్తి చూపారు. 1940 నాటికి బాపట్లలో నాయకుడుగా, నటుడుగా, నాటకాల ప్రదర్శనలో పాల్గొని, వేషాలు వేసి నాటకరంగానికి తోడ్పడ్డారు. దేశంలో గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమం, వ్యక్తి సత్యాగ్రహంతో ముందుకేసి వున్న రోజులవి. అప్పుడు కోన ప్రభాకరరావు నటకాలంపెనీలు ప్రారంభించి, అనేక చోట్ల ప్రదర్శనలు ఇచ్చారు. ఢిల్లీరాజ్య పతనం మొదలైన పెక్కు వేషాలు వేశారు. కామా పాత్రలు ధరించారు.

అయితే బ్రిటిష్‌వారికి అనుకూలంగా యుద్ధప్రచారానికి కోన ప్రభాకరరావు తోడ్పడ్డారు. ఒక్కొక్క నాటకానికి సుమారు 500 రూపాయలవరకూ ఆరోజులలో బ్రిటిష్ ప్రభుత్వం ముట్టజెప్పింది. ఈవిధంగా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మంచితరుణంలో ఆయన బ్రిటిష్‌వారికి అనుకూలంగా నిలబడ్డారు. కనుక జైలుకు పోవలసిన అవసరం కలగలేదు. పైగా బ్రిటిష్‌వారి అనుకూలతవలన ప్రభుత్వ మన్ననలు వుండేవి.

మంతెన వెంకటరాజుగారు జిల్లాలో అనుకూలుడుగా వున్న కోన ప్రభాకరరావు, రాష్ట్రస్థాయిలో ప్రకాశంపట్ల విపరీతాభిమానంతో వుండేవారు. ప్రకాశానికి వ్యతిరేకంగా అహేతుక తీర్మాన వ్యవహారాలలో మంతెన వెంకటరాజు ప్రముఖపాత్ర వహించినప్పుడు, బాపట్లలో కుక్క మెడకు ఒక బోర్డు తగిలించి, దానిపై మంతెన వెంకటరాజు అని వ్రాసి వూరేగించారు కోన. తరువాత మంతెన వెంకటరాజు చనిపోయినప్పుడు, ఆయనకుమారై సత్యవతి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడగా, కోన వ్యతిరేకప్రచారం చేశారు.

స్థానికంగా బాపట్ల వ్యవహారాలలో ఆయన శ్రద్ధవహించారు. ప్లీడర్ గా వుంటూ నాటకాలలో నేగాక, సినిమాలలో నూ వేషాలు వేశారు. ప్రభుత్వం పట్టాలు పంచడంలో సక్రమంగా వ్యవహరించనప్పుడు సత్యాగ్రహం చేశారు.

కాంగ్రెస్ శాసనసభ్యుడుగా బాపట్ల వ్యవహారాలలో ఆసక్తిచూపారు. శేషావతారానికి మంత్రిపదవి ఇచ్చినప్పుడు మాత్రం పి. వి. నరసింహారావుపై కినుక వహించారు. తరువాత పి. వి. మెప్పిసే.

ఎన్నికలలో అక్రమచర్యలు చేశారనే విషయమై సుప్రీంకోర్టువరకూ వెళ్ళి బయటపడ్డారు. టూరిస్టు కార్పొరేషన్ ఛైర్మన్ గా వున్నారు. పనులు చేయడంలో పట్టుదలగలవ్యక్తి. శాసనసభ్యుడుగా కాలికి బలపంకట్టుకొని మంత్రులచుట్టూ ప్రదక్షిణలుచేసి, పనులు చేసేవాడు. ఎదుటివ్యక్తి ఎంత ప్రముఖుడైనాసరే, తన ఆత్మాభిమానాన్ని కోల్పోకుండా మాట్లాడి, పనులు చేయించుకునేవారు. భయంలేదు, పట్టుదల వుంది. మరుపు, తెలివితేటలు, ఎత్తుగడలు, జిత్తులు వున్నవి.

స్పీకర్ గా బాగా నిర్వహించారనే పేరు వచ్చింది. శాసనసభలో అంజయ్య తనపై అభియోగం మోపగా, రాజీనామా యిచ్చేవరకూ వెళ్ళారు.

పదవి ఏదైనా పైరవీలు (సిఫారసులు) మానలేదు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా వ్యక్తిత్వం

-కొరవ 13 వ పేజీలో

ఇది పిచ్చి ప్రశ్న కాదు!

ఉదయగిరి రంగనాయకులా? రఘునాయకులా?

చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఉదయగిరిలో రామమార్గానవెలసి, దాదాపు మూడువందల సంవత్సరాలనాడు కీర్తిమైన బ్రహ్మాండమైన దేవాలయంలో పూజలందుకొన్న దైవమెవరు: రఘునాయకులా? రంగనాయకులా? - అన్న ప్రశ్న పిచ్చిప్రశ్నగా కన్పించవచ్చు ప్రజలకు. పురావస్తు పరిశోధనశాఖ యీ దేవాలయాన్ని రంగనాయక దేవాలయంగా పిలుస్తున్నప్పుడు దేవాలయంలో రంగనాయకస్వామి కాక రఘునాయకుడు వుండటానికి ఎదురు ప్రశ్నవేయవచ్చు. కాని జనశ్రుతిని పక్కనపెట్టి, చరిత్రపుటల్ని తిరగవేస్తే పైప్రశ్న సమంజసమైనదేనని అనిపించక మానదు. చరిత్ర అందించే సమాచారం ఏమిటో పరిశీలిద్దాం.

క్రీ. శ. 1648 నాటి ఒకశాసనంలో ఉదయగిరిలో రఘునాయక దేవాలయం వున్నట్లు ఈవిధంగా చెప్పబడింది. "వరాభవ సంవత్సర ఆషాఢ శుద్ధ ద్వాదశిలు ఉదయగిరి శ్రీ రఘునాయకుల భండారానకు ....." దీనినిబట్టి ఆకాలంలో ఉదయగిరిలో ఒక రామాలయం వున్నట్లు స్పష్టమౌతున్నది. అంతకుముందు క్రీ. శ. 1480 ప్రాంతంలో సాళువ నరసింహరాయలు తిరుపతిలో శ్రీ రామాలయాన్ని నిర్మింపచేస్తూ, ఆదేవాలయంలో పూజచేసేవారికి ఉదయగిరినుంచి ఒక అర్చక కుటుంబాన్ని తిరుపతికి తీసుకువెళ్ళినట్లు చరిత్ర చెపుతున్నది. దీనినిబట్టి 1480 ప్రాంతానికే ఉదయగిరిలో రామాలయం వున్నదని, తిరుపతికి తరలించబడిన అర్చక కుటుంబం ఈ రామాలయాన్ని ఆశ్రయించినదేనని ఊహించవచ్చు.

రామరాజు తిమ్మరాజు అనే ఉదయగిరి పాలకుడు ఈ రఘునాయకునికి చేసినసేవ యీవిధంగా చెప్పబడింది. "శ్రీ మన్మహా

సూర్యదేవర రవికుమార్

మండలేశ్వర రామరాజు కోనేటయ్యదేవ మహారాజు కొమారుండు తిమ్మరాజుగారు రఘునాయకులకు గోపురమంటప ప్రాకారాలు కోనేరు మొదలయిన సకల కైంకర్యం న్నూ చేయించి తేరు తిరునాళ్ళు సాగించ్చి....." అని.

ఈ కాలంలో ఉదయగిరిలో 365 దేవాలయాలున్నాయనీ, రోజు ఒక్కొక్క ఆలయంలో ఉత్సవం జరుగుతుండేదనీ చెపుతారు. 1662-63 నాటి ఇంకొక తిమ్మరాజు శాసనంలోకూడ యీ రఘునాయకులు పేర్కొనబడినారు.

—కొరవ 13వ పేజీలో

జాండీస్ (పసిరికలు), లివర్ మరియు స్ప్లీను వ్యాధులకు-

జమ్మివారి లివర్ క్యూర్



ఈ క్రింద పేర్కొనబడిన పట్టణములలో జమ్మివారి డాక్టరు ప్రతినెలా ప్రత్యేక తేదీలలో మకాంచేసి, పై వ్యాధులకు తగు సలహాలను, ఔషధములను యిచ్చెదరు. వారిని సంప్రదించి, వ్యాధి నివారణ పొందగలరు.

(1) నెల్లూరు — 4 వ తేది — పగలు 9 గం. నుండి 12 గం. వ. — అజంతా హోటలు ట్రంకురోడ్డు

(2) తిరుపతి — 5 వ తేది — పగలు 9 గం. నుండి 12 గం. వ. సా. 2 గం. నుండి 4 గం. వరకు — హోటల్ భీమాస్ అనెక్స్, రథంవీధి

— హెడ్ ఆఫీసు —
జమ్మి ఫార్మస్యూటికల్స్
—మార్కెటింగ్ డివిజను—
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
" జమ్మి బిల్డింగ్స్ "
63, రాయపేట హైరోడ్, మదరాసు-600 004, ఫోను-72539.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్ ను వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు
● క్రింద పేర్కొనబడిన విలాసమునకు
● కూపన్ ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు:
విలాసము:
PIN



కేసరి కుటీరం (ప్రైవేటు) లిమిటెడ్ - రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ...

Dagnite Batteries
డాగ్నైట్ బ్యాటరీస్
A CHLORIDE PRODUCT
అమ్మకము మరియు సర్వీస్
ఇండస్ట్రియల్ డీజెల్స్ ప్రై. లి.
[MICO]
ట్రంక్ రోడ్ - నెల్లూరు-1

HALLWYN
ALL SIZES AVAILABLE



PHONE 666
REDDY & REDDY
TRUNK ROAD, NELLORE
PROMPT & IMMEDIATE SERVICE

జిల్లావార్తలు

పొదలకూరు ప్రశ్న

ఆర్.టి.సి.కి పొదలకూరంటే ఎందుకునిర్లక్ష్యం?

ఊహూరా ఆర్. టి. సి. బస్సులిపోదు వేసవా ఉ కర్తున్నారు; గ్రామగ్రామానికి ఆర్. టి. సి. బస్సులు వేస్తున్నారు. అయితే రవాణాశాఖవారి రాష్ట్రపటంలో మా పొదలకూరు తాలూకా తప్పిపోయిందా అని సందేహం వెలిబుచ్చుతున్నారు, ఒక కలవాయి గ్రామస్తుడు

అతని సందేహం, ఆధారం లేనిది కాదు. జిల్లాలో అన్ని తాలూకాలకూ ఆర్. టి. సి. బస్సులున్నాయి ఉదయగిరివంటి మారుమూల తాలూకాలలోకూడా ఎర్ర బస్సులు రా మం దా దిగా తిరుగుతూనే వుంటాయి. కాని, నెల్లూరుకు 18 మైళ్ళ దూరంలోవున్న పొదలకూరుకు ఆర్. టి. సి. బస్సులేదు. పొదలకూరు గ్రామానికే కాదు, ఆ తాలూకాలోని ఏ ఊరి కోడ్డునూ ఆర్. టి. సి. బస్సులు తాకిన పాపాన పోలేదంటే అతిశయోక్తికాదు.

ఈనిర్లక్ష్యానికి, కారణమేమిటి? పొదలకూరు మారుమూలగ్రామంకాదు; తాలూకా కంతటికీ కేంద్రం. అరేదు ప్రధానరహదారులు కలిసేచోటది. రోడ్డుసౌకర్యంలేని వెనుకబడిన గ్రామాలా అనుకుంటే అదీ కాదు. అర్ధంలాగాకాకపోయినా, లకేపించ డానికి అవకాశంలేని ఉద్రిమైన కారుకోర్డు వున్నాయి ప్రయాణీకులు కరువాలంటే, ఏరూలునైనా చూడండి, ఒకక్క బస్సు ఖాళీగావుండదు.

వర్గియాటీకుల రద్దీ రెండింతలుగా పెరిగినా ప్రైవేటు బస్సుల సంఖ్య మాత్రం పెరగలేదు, జనం రాకపోకలకు వడే అవస్థ అంతింతకాదు.

ఇప్పటికైనా మించిపోయిందిలేదు. పొదలకూరు తాలూకాలో చాలాగ్రామాలకు బస్సుసౌకర్యం విస్తరించవలసిన అవసరం వుంది. కొత్తరూట్లు ఇవ్వేటప్పుడు ఆర్. టి. సి. కి ఆ ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది. ఎర్రబస్సుని చూసిన పుణ్యం తాలూకావాసులు మూటగట్టుకుంటారు.

నర్సాపురం లబోదిబో!

గిరిజన స్త్రీలకు స్టయిపెండ్ ముగించారు!

ఇందుకూరుపేట తాలూకా నర్సాపురంలో ఏడురు ఫిబ్రవరిలో 30 మంది గిరిజన స్త్రీలకు చాపనల్లకం నేర్పారు. ఆరునెలలపాటు సాగింది యీ శిక్షణ. శిక్షణాకాలంలో ఒక్కొక్కరికి వంద రూపాయల స్టయిపెండ్ కూడా ఇవ్వాలి. అయితే శిక్షణ పూర్తయి ఏడాది దాటినా స్టయిపెండ్ ఇవ్వలేదు, దానం అల్లకోమ అన్నా యివ్వలేదు. ఇంత మాత్రానికి ఈ శిక్షణ యెందుకు అని ప్రశ్నిస్తున్నారు ఆ గిరిజనస్త్రీలు.

ఆదికాపలంరాజ్యంలో జరిగిన ఇటువంటి అవకతవకలను వెనుక అధ్యక్షులైనా వెంటనే పరిష్కరించకపోతే ఎట్లా?

ఆదిమూర్తిపురం చోద్యం!

ఇత్తడిగిన్నెలు ఎత్తుకపోయారట!

కావలి తాలూకా, ఆదిమూర్తిపురంలో ఒక విచిత్రమైనదగా వెలుగులోకివచ్చింది. వదిహేనురోజులక్రితం, విటతువారి దగ్గర ఉన్నటువంటి గ్రామస్తులమనిచెప్పి, ఐదుగురు ఆదిమూర్తిపురానికి వచ్చారట. పాత ఇత్తడి, రాగి వస్తువులు కొత్తవిగా చేసిస్తామని చెప్పి, కొందరికి తయారుచేసియిచ్చి, నమ్మించారట. ఆనమ్మకంతో చింతలదీవి, జంగాలపల్లె, కొండాపురం వంటి గ్రామాల నుంచికూడా జనం వారిముందు పాతసామాన్లు కుప్పలోశారట అంతే, ఒక రోజు రాత్రి వారందరూ చెప్పాపెట్టకుండా, గిన్నెలతోసహామాయమైపోయారు. కూలి అనిచెప్పి కిలో కి 15 రూపాయలుకూడా వసూలుచేశారట, ఆ మోసగాళ్ళు.

పల్లెల్లో అప్పుడప్పుడు ఇటువంటి దగాలు జరుగుతూనే వుంటాయి. అయినా మన గ్రామస్తులు తెలుసుకోరు.

చెన్నూరు హరిజనులకోర్కె

కావలి కాల్వ నీరుకావాలి!

సోమశిల ప్రాజెక్టుకు అనుబంధమైన కావలి కాలువనీరు, తాళమ్మ చెరువుకు ఇవ్వాలని చెన్నూరు హరిజనులు కోరుతున్నారు. కావలికాలువ 13 వ మైలు సమీపంలో వుంది ఈ చెరువు 300 ఎకరాల ఆయకట్టుగల చెరువు ఇది. ఆయకట్టు దార్లందరూ పేద హరిజనులేనట.

కాల్వ ప్రక్కనే చెరువు పెట్టుకొని, నీరు వదలకపోవడం ఒక అన్యాయమైతే, కాలువ ఊటనీరుతో చెరువు నింపుకొంటున్న పారుదల కాలువను పూడ్చడం ఇంకా ఘోరమని ఆ హరిజనులు వాపోతున్నారు. ఈ కాలువ పూడ్చడంవల్ల 200 ఎకరాలలో పైరు ఎండిపోతున్నదట, ఎన్. ఇ గారూ, ఆ హరిజనుల గోడు ఆలకించండి.

కావలి ప్రజాస్వామ్యం!

మునిసిపాలిటీ స్థాయీసంఘాల ఎన్నిక

కావలి మునిసిపాలిటీ స్థాయీసంఘాలకు 22 తేది ఎన్నికలు జరిగాయి. కమిటీలకు ఐకమత్యంగా ఏకుగురు సభ్యులవంతు ఎన్నుకోవచ్చునని ప్రభుత్వం ఆదేశం; అయితే అధికార పక్షంలో

—కొరవ 12వ పేజీలో

రైతు సోదరులకు

సదవకాశం

గొట్టపు నీటి బావులు త్రవ్వుటకు పవర్ డ్రిల్లర్
మీకు అందుబాటులో సరసమైన రేట్లతో కలదు

— వివరములకు —

బాలాజీ రిగ్ కంపెని
C/o పేటేటి వెంకట రమణయ్య
వార్డు 14/16 ఐ. సి. యస్. రోడ్డు
(కూరగాయల మార్కెట్‌కు ఎదురుగా - గూడూరు.

దీపావళి శుభసందర్భంలో గొప్పతగ్గింపు ధర



అసలు ధర 617/-   తగ్గింపు ధర 565/-

సాయినాథ్ & కంపెని
[ESTD 1939]
నెల్లూరు Phone 78

నాటక రంగాన్ని ఉద్ధరించడానికి సర్కారువారే దిగారు!

'కళాపోషణ'వున్నది అంటున్న ప్రభుత్వానికి ఊగుకోవోసిన విద్యలా ఉంది. అన్నిటితోపాటు, ఆ కోవ్తనే ఆంధ్ర నాటక రంగాన్నికూడా ఉద్ధరించడానికి ఆం. ప్ర. సర్కారువారు కంకణం కట్టుకొన్నవారై అర్జెంటుగా ఆం. ప్ర. నాటక అకాడమీ'ని ఏర్పరచి చేతులు కలిపేసుకున్నారు. ఆంధ్ర నాటక రంగస్థలంమీద కొమ్ములు తిరిగిన నటులు, ప్రయోక్తలున్నా, వారందర్నీ కాదని, మాజీగ్లామర్ నటీమణి జమునమ్మ (అప్పుడామె అమ్మో!)కు అకాడమీ అధ్యక్ష పదవి కట్టబెట్టారు. ఈ అకాడమీ ఎవరికి మేలుచేసినా చేయకపోయినా, వెండితెర మరుగవుతున్న శ్రీమతి జమునమ్మకు మాత్రం పునరావాసం కల్పించింది. ఆమె ఈ నరికొత్త హోదాలో ఊరూరా తిరుగుతూ, 'నాటకరంగస్థలం కళాకారు'లనబడే వారికి హామీలనిస్తూ దండిగా యిస్తూ, అక్కడక్కడా మద్రాసు తరహాలో 'నాటక సభ'లను ఏర్పరుస్తూ, కొత్త సంచలనం కలిగిస్తుంది.

అందులో భాగంగానేకాబోలు మొన్న 22 తేది నెల్లూరులో నాటకసభప్రారంభం, రంగస్థల కళాకారుల సదస్సు వగైరా వగైరా కార్యక్రమాలు సందడిగా జరిపారు. ఇష్టంలేనిపెళ్ళిగా సా. సాంస్కృతిక వ్యవహారాల శాఖ చేపట్టిన మంత్రి శ్రీ రాట్నం శ్రీరామమూర్తి ఆ రాత్రి క్రిక్కిరిసిన టౌన్‌హాలు సభలో నెల్లూరు నాటకసభను ప్రారంభించారు. ఆయన దండిన ఉప

> నెల్లూరులో నాటక సభ

కేమొచ్చె- నీ, దంతోపాటు రంగస్థలకళాకారులకొక మంచివార్తకూడా చెప్పారు. జిల్లాలోని స్టేజిపటాలకు 200 లక్షల కట్టించి యిస్తారట. నెల్లూరులో నూరు, గూడూరు కావలిల్లో యాభయ్యేసి. ఇంకొక మంచి వార్త- నెల్లూరులో అసంపూర్తిగా వున్న కళాక్షేత్ర ఆడిటోరియంకు 2 లక్ష లిస్తానన్నాడు.

సభను అధ్యక్షించిన శ్రీమతి జమున మూడ్లానికి వున్నంతదాగా నిపడానికి లేకపోయినా, మనిష్టంగా మాట్లాడి ప్రేక్షకులకు నేత్రానందం కలిగించింది. నాటక అకాడమీ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో 31 మంది కళాకారులకు నెలకు రు 100 లు

—కొరవ 12 వ పేజీలో

SUGUNA

MURTY ENGINEERING COMPANY
Distributors for
ANIL Engines
& SUGUNA Motors
W 16-592-1, Subedarpet Road
NELLORE-524 001. Phones: 2189. Res: 2152
Head Office :
138. R. P. Road, SECUNDERABAD-500003

Anil

కృతజ్ఞతలు

గంగవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘమునకు జరిగిన ఎన్నికలలో మా వర్గ సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించిన సంఘ మెరియాలోని సభ్యులకు, గ్రామపెద్దలకు మిత్రులకు మా ఎన్నికకు కృషచేసిన

శ్రీ పొన్నపోలు రాఘవరెడ్డి   మద్దుకృష్ణారెడ్డి
సుధాకరరెడ్డి   సామంతుల రఘురామిరెడ్డి గార్లకు

మా హృదయపూర్వక అభివందనములు తెలియజేయుచున్నాము.

గూటూరు రామక్రిష్ణప్రసాద్ ప్రెసిడెంటు
వంగపరపు వెంకటకృష్ణారెడ్డి వైస్‌ప్రెసిడెంటు

— డైరెక్టరు —

వేమిరెడ్డి క్రిష్ణారెడ్డి   సీతకట్టు ఆదిశేషయ్య
కావేరి రాంభోలిరెడ్డి   పోట్లూరు సుబ్రహ్మణ్యం
కాకాణి రాధాక్రిష్ణారెడ్డి   గెడ్డ కొండయ్య
సూరం హరిహర్‌రెడ్డి   తలారి వెంకటయ్య
గుడ్లూరు సుందరరామయ్య

అమ్మబడును

నెల్లూరు, ట్రంక్‌రోడ్, పూర్ణాగ్యాంటిన్ ఎదురుగావున్న—
డోర్ 14/408, 407 (రైతు)
డోర్ 14/407, నిర్మలా ఫార్మశి క్స్
డోర్ 14/404 గుప్త హెల్పింగ్
డోర్ 14/408, సాయి పబ్లిషర్స్ వున్న
6 కొట్లు అమ్మబడును
వివరాలకు—
బాక్స్ నెం. 310
జమీన్ రైతు - నెల్లూరు

విజ్ఞప్తి

డా. కె. రవీంద్రనాథ్ రెడ్డి
M. B. B. S., D. L. O. F. A. G. E
చెవి, ముక్కు, గొంతు, స్పెషలిస్టు
మరియు
డా॥ భాస్కరరావు, M. D.
చర్మ వ్యాధుల స్పెషలిస్టు
వీరు ప్రతి మొదటి మరియు మూడవ ఆదివారములు
ఉదయం గం॥ 9.00 మొదలు
మధ్యాహ్నం గం॥ 1.00 వరకు
గూడూరు
మమతానర్సింగ్ హోమ్
(డా॥ వై. జె. ప్రభాకరరెడ్డి హాస్పిటల్ నందు)
రోగులను పరీక్షించెదరు.
ప్రజలు ఈ సదవకాశమును వినియోగ పరచుకోవలసినదిగా కోరుచున్నాము.
ఇట్లు
Dr. Y. J. ప్రభాకర రెడ్డి

బ్యాంకు ఎన్నికలు కోలాహలంగా ఉన్నాయి!

సహకారసంఘం ఎన్నికలతో గ్రామసీమలు కోలాహలంగావున్నాయి సొసైటీ ఎన్నికలుతప్ప ప్రజలకు ఇంకోరంగమేమీ లేదు. మంత్రివర్గమార్పులన్నా, ఆ-జయ్య ముఖ్యమంత్రిత్వానికి ప్రమాదం అన్నా, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షునెవరన్నా, మళ్ళీ ప్రతిపక్షాలన్నీ ఒకటవుతున్నాయన్నా.... ప్రజలకు పట్టడమేలేదు: అటువంటివార్తలు వినపడమేలేదు. సొసైటీ అధ్యక్షులెవరు, ఎవరిబలంఎంత అనేదొక్కటే వారికి ప్రస్తుతం కావలసింది. అవే నేడు వారికి వేడివేడివార్తలు. పంచాయతీ, సమితి ఎన్నికలలోవలెనే వీటిలో సూపర్త్రి కక్షలు ఏర్పడడం విశేషం. అయితే ఎక్కడా ఎటువంటి దుష్ఘటనా జరక్కపోవడం అదృష్టం. పంచాయతీలతో పల్లెల్లో ప్రారంభమైన వీటికలు, కలతలు సహకార ఎన్నికలతో పూర్తి అవుతున్నాయి. వరుసపెట్టి జరుగుతున్న ఈ ఎన్నికలవల్ల గ్రామకక్షలు శాశ్వతమైపోతున్నాయి; వాటి విషఫలితాలు ఎట్లా వుంటాయో ముమ్ముందుగాని తెలియదు.

బిల్లరవంలర సహకార సంస్థలన్నిటికీ ఎన్నికలు జరిగిపోయాయి. రేపటితో (31 తేది) సహకార వ్యవసాయ పరపతి సంఘాలకు, ఇబ్బిరెడ్డిపాలెం రూరల్ బ్యాంకికి ఎన్నికలు పూర్తిఅయితే. ఇక చక్కెరఫ్యాక్టరీ, మార్కెటింగు సొసైటీ, కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి ఎన్నికలు మిగిలివుంటాయి.

వ్యవసాయాభివృద్ధి బ్యాంకులకు సంబంధించి రాపూరులో పోటీ లేదు; తక్కిన 8 బ్యాంకులకు హోరాహోరీగా పోటీవుంది ఈ పోటీలు రాజకీయవర్గ పరంగానే జరుగుతున్నాయి. రాపూరులో వెంకటరత్నంనాయుడు వర్గం 7, కాకాణి రమణారెడ్డి వర్గం 4స్థానాలను పంచుకొని, సామరస్యంగా పోటీలేకుండా పరిష్కరించుకున్నారట. నాయుడు అభినందనీయుడు. అన్ని బ్యాంకులకు ఈవిధ గానే జరిగివుంటే ఎంతబాగుండేది!

జిల్లాలో ఎన్నికల సందడి

వ్యవసాయాభివృద్ధిబ్యాంకి ఎన్నికలకు సంబంధించి అన్నిట్లో పోటీలు తీవ్రంగా వున్నా, అందులో గూడూరు, కావలి ప్రత్యేకమని చెప్పాలి. ఆరెండుచోట్ల ఏమి జరిగినా రాష్ట్రంలోనే రెండుపోరాటంగానే వుంటుంది. గూడూరులో ఇంతవరకు నల్లపరెడ్డివారిచేతిలోవున్న ఎల్. ఎం. బి. బి హస్తగతం చేసుకోడానికి వేమారెడ్డి వర్గం అంటే మంత్రి జనార్దనరెడ్డి వర్గం - విశ్వప్రయత్నం చేస్తున్నట్లుంది. మామూలుగా అయితే అది నల్లపరెడ్లకే పోవాలి; కాని ఈనాటిపరిస్థితుల్లో వేమారెడ్లకు రాదని ఎట్లాచెప్పడం? కావలిలో యానాదిరెడ్డిగారి పట్టుదల మనకు తెలిసిందే, ఈసారి సభ్యత్వం ద్వారా ముందుగానే రాలపెట్టి జరిపెట్టినట్లున్నారు. ఇందులో శివుకు తీవ్రపడిమేసని యానాదిరెడ్డి విశ్వాసం. చూడాలిమరి!

నెల్లూరు బ్యాంకిలో ఆనం. సి వి. శేషారెడ్డి వర్గాలు ఢీకొంటున్నాయి. పద కొందు స్థానాలకూ పోటీవుంది అందులో మనుబోలు, ముత్తుకూరు, బ్రహ్మదేవి వంటి రెండుమూడు వార్డుల్లో పోటీ గట్టిగా వుండవచ్చునంటారు తక్కిన వాటిల్లో ఎల్లేరుమీద బండివడక అని కాదుకాని, అంత తీవ్రంకాదని పరిశీలకుల భావం. ఈ బ్యాంకి ఫలితాన్నిగూర్చి వూహించడం కష్టమేమీకాదు.

బి. వ. లో, మునిసిపాలిటీలో శ్రీ జనార్దనరెడ్డి వర్గం బాటు ప్రయత్నించేసి సఫలుడయ్యారు. వీటిల్లోమాత్రం అటు వంటి ప్రయత్నం ఎందుకు చేయకూడదు అని ఒకరు ప్రశ్నిస్తారు. నిజమేకాని, అది సాధ్యమా అనేది మాసందేహం. అయినా, అంతా అయిపోయినతర్వాత ఆ ప్రస్తావన అనవసరం.

చక్కెర ఫ్యాక్టరీకి సంబంధించి 15 మంది డైరెక్టర్లుగా 8 పోటీలేకుండా వచ్చాయి. తక్కిన 7 స్థానాలకు నవంబరు 10తేది ఎన్నికలు జరుగుతాయి.

పోటీ లేకుండా ఎన్నికైనవారు: గంపా పెంచలయ్య (వేగూరు), గూడూరు అవ్వలయ్య (ఇందుకూరుపేట), ఎగా. ఆదిశేషయ్య (నడవలిపాలెం) గంపల కృష్ణయ్య (మైపాడు), ముంగమూరి రామచంద్రరావు (కోవూరు), దేశిర్ల దశరథరామరెడ్డి (పేదూరు), కాటంరెడ్డి వెంకటరామరెడ్డి (కోవూరు).

పోటీవుండే స్థానాలు చౌకచర్ల, నార్త్ రాజుపాలెం, రేబాల, దామరమడుగు, పెనుబల్లి, ఫ్యాక్టరీ ఉద్యోగులసీటు.

ఓఫ్టోటీగావచ్చిన ఎనిమదిలో - గును

—కొనసాగింపు 8 వ పేజీలో

ఆందోళన అనవసరం!

సోమశిలలో ఇటీవల యేర్పడిన సొరంగం ఆందోళన చెందవలసినంతదేమీ కాదని స్పష్టంగా తేలిపోయింది. మొన్న 24 తేది సోమశిల సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ డి. సత్యనారాయణ నెల్లూరునుండి పత్రికలవాళ్లను పిల్చుకోపోయి, ఆ సొరంగం చూపించి, దాని కథా కమామీషు సవిస్తరంగా వివరించి, దానిమీద ఎవరైనా సందేహాలు గిందేహాలు వుంటే అడిగి తీర్చారు.

అసలు దాన్ని సొరంగం అనడం కూడా సరికాదేమో. సొరంగమంటే భూగర్భంలో ఒకచోటునుండి వేరొకచోటుకు యేర్పడిన దారి. ఇది దారికాదు; కొండలో యేర్పడిన పెద్ద బిలం- లేదా తొర్ర; మానవనిర్మితమైందికాదు. కొండరాయిలోవి లోపలి సహజంగా యేర్పడింది. మామచెక్కుతుంటే ఒక్కొక్కసారి అందులో తొర్రలు బయటపడ్తుంటాయే; అట్లా బయటపడిందిది.

సోమశిలకూరుపైపున, పెన్న గట్టున కొండకు పడిందీబిలం. పెన్నలోమట్టిడ్యాం ఈకొండకు ఆనించి కట్టబోతున్నారు. అందుగ్గాను యిప్పుడు కొండకు మెట్లు తొలుస్తున్నారు; తొలిచేచడంలో కొండకు దాదాపు ఇరవై అడుగులయెత్తున ఈ బిలం యేర్పడింది. నాలుగడుగులు వెడల్పున వున్న ఈ బిలం కొండలో దాదాపు ముప్పయి అడుగులలోతుకు చొచ్చుకపోయింది.


ఈసొరంగంవల్ల సోమశిల ప్రాజెక్టుకు ఎటువంటి 'గండమూ' లేదని అక్కడికి వెళ్ళి కళ్ళారాచూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. కాంక్రీట్ డ్యాముకు ఈ సొరం

-కొనసాగింపు 8 వ పేజీలో

షోలార్



కొనండి!
7 సంవత్సరాలు గ్యారంటీ
ప్రతిఫ్యానుకు
రూ. 40.00 తగ్గింపుతో
మరియొక ఉచిత బహుమతి పొందండి.
— అథరైజ్డు డీలర్లు —
రామకృష్ణ ఎలక్ట్రానిక్సు
ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్ : 818



★ కృతజ్ఞతలు ★

కోవూరు సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ఎన్నికలలో గండవరం నియోజక వర్గమునకు నన్ను డైరెక్టరుగా ఏకగ్రీవంగా ఎన్నుకొను టకుకృషి చేసిన

గౌ. శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డిగార్కి

నా విజయానికి సహకరించిన పెద్దలకు, మిత్రులకు, గండవరం నియోజకవర్గ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు

ఇట్లు
మారంరెడ్డి నారసింహారెడ్డి
నాయుడుపాళెం

జమీన్‌రైతు చందా
సంవత్సర చందా రు 30.00
6 మాసములకు రు 16.00

నెల్లూరు రచ్చబండ

విహార్మకుడు

జనార్దనరెడ్డి

రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 1 తేది తిరుపతిమీదుగావస్తున్నారు. మళ్ళీ పెళ్ళకూరులో రెండోసారి జరుగుతున్న ఆం.ప్ర. రజతోత్సవాలనే పన్నాగు పంటకా లను ప్రారంభించి, మున్నాడు-2 తేది. తిరిగి హైదరాబాదు వెళ్తారు.

వర్షం

ఈ వారమంతా వాన దంచికొట్టింది. 23 తేది రాత్రివర్షపు ముసురు. మొన్నటి దాకా విడవలేదు. నిన్న ఈరోజే సూర్య దర్శనం.

24 తేదీనుండి ఈనాటివరకు జిల్లాలో వర్షపాతం వివరాలివి.

నెల్లూరు:	344 మి. మీ.	
కోవూరు:	295	,,
గూడూరు:	280	,,
ఆత్మకూరు:	245	,,
సూళ్ళూరుపేట:	230	,,
ఉదయగిరి:	216	,,
నాయుడుపేట:	214	,,
పొదలకూరు:	201	,,
కావలి:	184	,,
వెంకటగిరి:	149	,,

షుమారు 25 మిల్లీమీటర్లు ఒక సెంటు. అంటే అన్నిచోట్లకంటె ఎక్కువైన నెల్లూరులో 14 సెంట్లు; అన్నిటికంటే తక్కువైన వెంకటగిరిలో 6 సెంట్లు వర్షం కురిసిందన్నమాట.

ఈ వర్షంవల్ల మొలగొలకు ముదురు పైర్లకు మంచిది. లేత, అంతకంటే అల్పంగా నాటిన పైర్లకు నష్టం. ఆ నష్టం ఎంత అనేది ఇంకా తెలియలేదు.

అభినవ వేమన

మా శివారెడ్డికి 'అభినవ వేమన' అనే బిరుదు ఇచ్చారు. మొన్న 24 న తేదీన ఇన్‌కంటాక్స్ సాహితీసమాఖ్య శివారెడ్డిని సన్మానించింది. ఇన్‌కంటాక్స్ ఇన్స్పెక్టింగ్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ వి. వి. సుబ్బారావు సభను అధ్యక్షించి, వేమన తర్వాత అంతటి ప్రజాకవిగా శివారెడ్డిని పరిగణించారు. సమాఖ్య కార్యదర్శి శ్రీ గణపతిశర్మ శివారెడ్డి కవితను "విరాలంకృతమై వయోవైభవంతో అలరారే సహజ గ్రామీణ సుందరి"గా వర్ణించారు.

'నాటుపురంతవివని తిప్పనుతామవర్ణింపకునే శివారెడ్డికి ఇన్నాళ్ళకొక 'అభినవ' బిరుదు లభించినందుకు సంతోషం!

దొంగరవాణా అరెస్టులు

ధాన్యం దొంగతనంగా రవాణాచేస్తున్నారనే అనుమానంమీద నాయుడు పేటకు చెందిన షేక్ మస్తాన్, హంసా వెంకయ్య రెడ్డి, కోరె రామకృష్ణారెడ్డిలను అరెస్టు చేశారు.

దొంగరవాణా యిటీవల అవసరమైన రాజకీయ వివాదమైంది. రవాణా జరుగుతున్నమాటమాత్రం నిజం, దాన్నెవరూ కాదనలేరు. ఉద్యోగుల అవినీతిని అనరాదేముకొని చాలాకాలంగా దారికిజరులారీలు మద్రాసుకు తరలించేస్తున్నారు. ఇతే దీంతో రాజకీయ సంబంధాలున్నాయని ఒకరి మీదొకరు దుమ్మెత్తిపోసుకోవడం కంటే, రవాణా జరగనివ్వకుండా తగిన చర్యలు తీసుకోవడం ప్రయోజనకరంగా వుంటుంది.

● జెరాక్స్:- అచ్చు, వైపు, వ్రాత ప్రతులకు కాపీలు

● అమోనియా ప్రింటింగ్:- ఇంటి ప్లానులకు బ్లూప్రింట్లు

● సైక్లో స్టైల్స్ ● జాబ్ టైపింగ్

అతి తక్కువ సమయంలో చేసి అందించుచోటు

ఫైన్ జెరాక్స్ కాపీ సెంటర్

జిల్లాకోర్టు ఎదుట - నెల్లూరు - 524 003.

వి. ఆర్. కాలేజి గొడవ

వి. ఆర్. కాలేజికి చెందిన కొందరు విద్యార్థులు 24 తేదీనుండి చేస్తున్న నిరాహారదీక్ష ఈరోజుకు విరమించారు.

ఒక లెక్చరర్ మీద అభియోగం. ఆయన పాఠిక విద్యార్థులను పురికొలిపుతున్నారట, వాళ్ళను రావాలని పరీక్ష ఫెయిల్ చేస్తున్నారట. ఆ విద్యార్థుల పరీక్ష పత్రాలను రీవేల్యూ చేయించవలసిందిగా యూనివర్శిటీకి దరఖాస్తు పెట్టుకున్నారట, అది జరగబోతుందట. ఆ లెక్చరర్ మీద అభియోగాలు నిజమా కాదా అన్నది రీవేల్యూయేషనవల్ల తేలిపోతుందికదా. ఇంతలోగా ఈదీక్షలు, కట్టడి ఎందుకు?

వి. ఆర్. కాలేజి వ్యవహారాలు బాగలేవు. కోటి లెక్చరర్లమీద పిటిషన్లు పెట్టడం, విద్యార్థులను రెచ్చకొట్టడం తప్ప మరొక పని లేని వారు కొందరున్నట్టున్నారు. పేరెందుకులెండి. ఆయనన్ని ఇక్కడ్నుంచి బదిలీచేసినా, వదలకుండా ఈ ఘనకార్యం చేస్తున్నాడట. ఆదీ ఈ గొడవకంతటికీ మూలకారణం!

దౌర్జన్యం

విజయమహల్ గేటు సమీపంలో 25 తేది రాత్రి 10 గంటలప్పుడు రేషన్ షాప్ యజమాని తుమ్మల వెంకటరమణారెడ్డిని కొట్టి జేబులోని డబ్బు, చేతి గడియారం లాక్కెళ్ళిపోయారట. వెంకటరమణారెడ్డి రిక్షాలో ఇంటికి పోతుండగా దారిలో వందగురు వ్యక్తులు సైకిళ్ళ మీదవచ్చి, రిక్షాను అడ్డగించి, ఈదౌర్జన్యం చేశారట.

టౌన్ లో కూడా దబ్బు తీసుకెళ్ళకపోవడం ప్రమాదకరమైపోయింది!

మంచి నృత్యం

జిల్లా సాంస్కృతిక మండలి - నాటక సభవారు జాస్తి వందనీ చేస్తున్నారు. మొన్న 27 తేది టౌన్‌హాల్లో ఏకమ్మున మూడు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. డాక్టర్ కొలకలూరి ఇనాక్ సాహిత్య ప్రసంగం, కుమారి గోపికృష్ణమూర్తి నృత్యం, కడవ నవేలా నట్యమండలివారి 'లక్ష్మణరేఖ' నాటకం.

ఇనాక్ గురజాడ 'కన్యాశుల్కం' గురించి చక్కగా ప్రసంగించారు. గోపి నాట్యం అద్భుతం. ఆ అమ్మాయికి చక్కని భావ ప్రకటన, అభినయ చాతుర్యం, శారీరక సౌష్ఠవం వున్నాయి. మరికాస్త కృషి చేస్తే మంచి పేరుకు రాగలదు. "లక్ష్మణరేఖ" నాటకం కూడా బాగానేవుంది.

మొత్తమ్మీద మంచి కాలక్షేపం.

వినోదపు పన్ను-కౌన్సిలర్ల కోర్కె

సినిమా థియేటర్లనుండి వినోదపుపన్ను వసూలుచేసే అధికారం వాణిజ్యపన్నుల శాఖనుండి మునిసిపాలిటీకి మార్పవలసిందిగా ఎనిమిదిమంది కౌన్సిలర్లు ఒకప్రకటనలో కోరుతున్నారు.

సినిమా హాళ్ళ వినోదపుపన్ను ఎగవేయడం పేటల్లోకాదు. లక్షల్లోవుంది. మునిసిపాలిటీవారి ద్వారా వసూలు చేస్తే ఇది జరుగుతూండదని అభిప్రాయం. దీన్ని నివారించి పన్నువసూలు పకడ్బందీగా చెయ్యగలిగితే మునిసిపాలిటీ ఆదాయం బాగా పెరుగుతుంది. ఆ డబ్బు ఏదైనా ప్రజోపయోగ కార్యక్రమాలకు వనికివస్తుంది.

దిక్కులేనిచావు

బెంగుళూరు మూరి ఆండ్ వాటర్ కంపెనీకిచెందిన మరియప్ప అనేవుద్యోగి 25 తేది పెద్దాస్పత్రిలో దిక్కులేనిచావు చచ్చాడు. ఆ కంపెనీ తయారుచేసే లోకా మోటివ్‌ను గూడ్సురైల్లో తీసుకపోతున్నాడట అతను. బిట్రగుంటలో రైలాగినప్పుడు ఒళ్ళోకిపోయి మత్తుగా మందు మింగింది, ఆతావులో రైలెక్కి, లోకామోటివ్ పైకి పోయాడట అంతే. పైనవున్న ఎలక్ట్రిసిటీతీగెలు లాగేశాయట. షాక్ తో పడిపోయాడు. తర్వాత అతణ్ణి నెల్లూరు పెద్దాస్పత్రి చేర్చారు. ఇక్కడాకతోజు వరుస యాతన తర్వాత 27 తేది చనిపోయాడు.

ఎక్కడి బెంగుళూరు, ఎక్కడనెల్లూరు!

మరణం

గూడూరు సంస్కృతీ సమ్మేళనానికి వెన్నెముక వంటివాడు శ్రీ అయితా బలరామయ్య (62) 26 తేది గుండెపోటుతో మరణించారు. బలరామయ్య మంచి రంగస్థల నటుడు. జీవితాంతం నాటకకళకోసం పాటుపడిన నిస్వార్థ కళాజీవి ఆయన. గూడూరు జయరాం స్మారక కళాసమితి - కొరవ తీవ్ర మేటిలో

కృష్ణాజిల్లా అడిషనల్ జిల్లాకోర్టులో

SCOP 241/81

రావి వసుమతాంబ పిటిషనర్

నిల్ రెస్పాండెంట్స్

రావి పూర్ణచంద్రరావుగారు చనిపోయినందున వంగాయిత్రరాక్ వారినుంచి రావి పూర్ణచంద్రరావు గారికి రావలసిన రూ. 10000/-లు తీసుకొనుటకు రావి పూర్ణచంద్రరావు గారికి వారసుడుగా పై పిటీషనరు Suceession Certificate ఇప్పించమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నందున జనరల్ నోటీసునిమిత్తం 5-11-81 తేదీకి వాయిదా వేసియున్నారు. ఆక్షేపణలు వున్నవారు వాయిదారోజున ఉదయం 10.30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల ఏకపక్షముగా తీర్మానించబడును

-టి. వి. సుబ్బారావు
పిటీషనరు అడ్వొకేటు

కళాంజలి



ప్రముఖ రంగస్థలనటుడు దర్శకుడు జయరాం స్మారక కళాసమితి వ్యవస్థాపకుడు సంస్కృతీసమ్మేళనం వెన్నెముక

శ్రీ ఐతా
బలరామయ్యగారు

26-10-81 తేది ఉదయం హృద్రోగంతో పరమపదించారు. నెల్లూరు జిల్లా కళాకారులకు ముఖ్యంగా సుదీర్ఘచరిత్రకలిగిన సంస్కృతీసమ్మేళనానికి పీరిమరణం తీరనిలోటు. చివరిక్షణంవరకూ కళామతల్లికి నిస్వార్థ సేవచేసిన మన అయితా బలరామయ్య అమరుడు. వారి పవిత్రాత్మకు కళాంజలులు ఘటిస్తూ

-సంస్కృతీసమ్మేళనం, శ్రీ కాళిదాస కళానికేతన్,
జయరాం కళాసమితి. గూడూరు.

శ్రద్ధాంజలి



శ్రీ అరణి
సుందరరామిరెడ్డిగారు
25-10-81 తేది ఉదయం
8-00 గం|| గూడూరులో వారి
స్వగృహమున స్వర్గస్థులైరి.
వారి పవిత్రాత్మకు శాంతి
చేకూరాలని ఆకాంక్షిస్తూ

-బావమరదులు వై. సి. రంగారెడ్డి. డా. వై. జె. ప్రభాకరరెడ్డి.
హేమలత -భార్య. కిరణ్‌కుమార్‌రెడ్డి -కుమారుడు
వేణుగోపాలరెడ్డి -సోదరుడు.

కర్మక్రతువులు నవంబర్ 4, 5 తేదులలో
గూడూరు నర్సింగరావుపేటలో జరుగును.

సంస్మరణ



విమల్ సిల్క్ హౌస్
మహారాణి

మా అభివృద్ధికి కారకులు
అనురాగంతో మమ్ముల తనహృదయంలో
దాచుకున్న ప్రేమమయుడు

మా తండ్రి
యిన్నమూరి
పురుషోత్తం శ్రేష్ఠిగారు

పరమపదించి 8-11-81 తేదికి
రెండేండ్లు గడిచింది. ఈ సమయంలో
ఆ అమృతమూర్తిని సంస్మరిస్తూ

-భార్య, కుమారులు, కుమార్తె
కోడళ్ళు, మనుమరాళ్లు

బ్యాంకు ఎన్నికలు

(7 వ పేజీ తరువాయి)

పొది-మేనకూరు కే సొమంతు సుబ్బారెడ్డి 2 తమ్ముళ్ళు 2, ఆ వం 1 అవి లెక్కపెడుతున్నారు.

ఈవారాంతంలో, సహకార ఎన్నికలు పరి పాటు. ఎన్నికలన్నీ పూర్తి అయితే వర్గాల బలాబలాలు అంచనా వేయగలము.

ఎన్నికలు పూర్తి అయిన కొన్ని రూరల్ బ్యాంకుల, సొసైటీల వార్తలివి.

గునుపాటి

ఘన విజయం

నెల్లూరు తాలూకాలో రెండు రూరల్ బ్యాంకులున్నాయి, ఒకటి ఇందుకూరు పేట, రెండవది ఈదూరు.

ఇందుకూరుపేట బ్యాంకి ఎం.ఎల్.ఏ. గునుపాటి రామచంద్రారెడ్డిగారి స్వంతం. స్వంతం అంటే బ్యాంకి ఆయనదనికాదు; ఆ ఎన్నికను ఆయన తన ప్రతిష్టా సమస్యగా తీసుకున్నారు; ఇరవై ఇరవై నాలుగు గంటలపాటు ఆయనే ఈ పని వదలకుండా రాత్రింబవళ్ళు దానిమీద కేంద్రీకరించారు. బహుశా 1978 లో తన శాసనసభ ఎన్నికలో తప్ప ఆయన ఇంత అవిరామంగా ఎప్పుడూ తిరగలేదని విన్నాను. ఇంత గెలుపు ముఖ్యమనుకున్నట్టుంది ఆయన.

కాని ఫలితాలు చూసినతర్వాత ఇంత కేంద్రీకరణ, ఇంత శ్రమ, ఇంత ప్రయాస అవసరమేమో అనిపిస్తుంది. గునుపాటి పీకతో పోరాటం జరిపారా అనిపిస్తుంది.

చిన్నపామునైనా పెద్దకర్రతో కొట్టాలన్న సూత్రాన్ని పాటించినట్లున్నారాయన. లేకుంటే అంత ప్రయత్నం చేసివుండరు.

మంత్రి జనార్దనరెడ్డిగారి అనుయాయులు ఆయనకు అనుకూలంగా చేరారు. సమితి అధ్యక్షుడు శ్రీ కత్తవర్పు సురెడ్డి మొదట కొత్త అవకాశవాళ్ళకు సంతకిస్తూ, తర్వాత గునుపాటికైన గట్టిగా నిల బడ్డారు. గునుపాటి స్వంతవలనుబడి వుండనేవుంది. అందువల్లనే పదకొండు సీట్లు దాకా బరాయింది కొట్టడమేకాకుండా, ప్రతిసీటులో 700 మెజారిటీ సంపా యించారు.

ఈ ఎన్నికవిశేషం అన్నదమ్ములమధ్య పోరాటం. అంటే వాలిసుగ్రీవులమధ్య యుద్ధం అన్నమాట. శ్రీ తొన్నంగడ్డ మురహరిరావు గునుపాటి అభ్యర్థి; ఆయన తమ్ముడు మాధవరావు ఆయన ప్రత్యర్థి. అన్న గెలిచి అధ్యక్షుడయ్యారు; తమ్ముడు ఓడి వెలితివద్దాకు.

ఎన్నికైనవారు: తొన్నంగడ్డ మురహరిరావు అధ్యక్షుడు; కంచర్ల నరసింహారావు ఉపాధ్యక్షుడు; ఉమ్మారెడ్డి పేరారెడ్డి, మిన్నెమూల రాజగోపాలరెడ్డి (వరపాపురం), గుర్లూరు వెంకయ్యనాయుడు (జగదేవిపేట). జాటివర్తి సుధాకరరెడ్డి, మంగర శ్రీనివాసులు (రావూరు), ఛాగవలం సుబ్రహ్మణ్యం, కొండపూడి బాలయ్య (జగదేవిపేట) మగ్గం వెంకయ్య (పోమరాజావల్లి), కట్టా కృష్ణయ్య డైరెక్టర్లు.

డైరెక్టర్లలో సగభాగం ఒక్క ఇందుకూరుపేటే దక్కించుకున్నది. ఇదివరలో మంచిపేరు తెచ్చుకున్న బ్యాంకి ఇది. మంచివారైన మురహరి ఆ మంచిపేరును నిలపాలి.

హోరాహోరీ ఈదూరు!

ఈదూరుది బయటకు హోరాహోరీ పోరాటంగానే కనపడింది; ఓట్లలెక్క (375) చూస్తే ఓడిపోయినవారికి వృత్త అర్భాట మేనా అనిపించింది. గెల్చింది చింతంరెడ్డి వెంకురెడ్డిగారి వర్గం; ఓడింది పోతురెడ్డి ఈశ్వరరెడ్డిగారి వర్గం. ఊహనపరలి బయటికిచెప్పి రాజకీయంగా చెప్పుకోవలసివస్తే విజయులు అనం వర్గీయులు; పరాజితులు ఎం. ఎల్. ఎ. _ సి. వి. శేషారెడ్డిగారి వర్గీయులు. అదీ సంగతి.

ఎన్నికైనవారు: ఆర్. దేవీప్రసాద్ చౌదరి అధ్యక్షుడు; వేళ్ళపాళెం దశరథరామరెడ్డి (వరకవిపూడి) ఉపాధ్యక్షుడు; కావలిరెడ్డి వెంకటరమణారెడ్డి (కొత్త కోడూరు) పుచ్చలపల్లి రామరెడ్డి (పొట్ల పూడి) రామిరెడ్డి కృష్ణారెడ్డి (కోడూరు), గుర్లూరు వెంకయ్యచౌదరి (పొర్ అము లూరు). వెన్నపూరి పల్లయ్య, యానాదయ్య (గొల్లపాళెం) కావలి సుబ్బారామయ్య (చెన్నవల్లిపాళెం), పిడవలూరు యానాదయ్య, యాటగిరి సుబ్బరామయ్య, (ఈదూరు) డైరెక్టర్లు.

గుండ్లపాళెం సొసైటీ

ఈ వ్యవసాయ పరపతి సంఘం ఎన్నిక సందడిలేకుండా జరిగిపోవలసింది. బయట రాజకీయాలతో సంబంధంలేదు గాని, గ్రామస్తులే కొందరు అనవసర ఆర్భాటంతో పుద్రేకాలను పెంచారు. ఎన్నికమాత్రం ప్రశాంతగా జరిగింది. శ్రీ చిల్లకూరు రమణారెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ఊటుకూరు బ్రహ్మారెడ్డి ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు. పోటీ జరిగిన పదిస్థానాలు రమణారెడ్డికే వచ్చాయి.

శ్రీ చిల్లకూరు రమణారెడ్డి ఈ సొసైటీని సమర్థంగానేకాదు, ఆదర్శంగాకూడా తీర్చిదిద్దారు, అభివృద్ధిచేశారు. ★

సోమశిల

(5 పేజీ తరువాయి)

గానికి ఏ సంబంధమూలేదు. పైగా దీన్ని మలభంగా, కొద్దిపాటి ఖర్చుతో, యథా పరికారం పూర్వేసి, తిరిగి కొండమాదిరి బలంగా తయారు చేసుకోడానికి అవకాశం ఉంది.

పోతే, ప్రాజెక్టు ఇంజనీర్ల దీన్ని అంత్యం చేశారని. పై అధికారులకు రిపోర్టుకూడా చెయ్యలేదని ఒకమాట వాడుకలోకి వచ్చింది. అదికూడా సరికాదు. ఈ సొరంగం పడింది 18 తేది. ఆ రోజునే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు దాన్ని తనిఖీ చేసి ఎస్. ఇ. వగైరా ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఎస్. ఇ. శ్రీ సత్యనారాయణకూడా వెంటనే ఆ సొరంగం చూశ దమేకాక, భూగర్భ శాస్త్రవేత్తలకు, చీఫ్ ఇంజనీరుకుకూడా తెలియజేశారు. శ్రీ సత్యనారాయణ అందరివంటి అధికారి కాదు. తన ఉద్యోగధర్మాన్ని చిత్తశుద్ధితో నిజాయితీతో భక్తి శ్రద్ధలతో నిర్వర్తించే అత్యుత్తమ అధికారి. సాధారణంగా సోమశిల ఎస్. ఇ. లు నెల్లూరులో కాపురం వుంటూ, సోమశిలకు వారానికో రెండు వారాలకో ఒకసారి షికారు వెళ్ళి వస్తుంటారు. కానీ సత్యనారాయణగారు సోమశిలలోనే కాపురం వుంటున్నారు, ప్రాజెక్టు పనిని వేయికళ్ళతో పరిశీలిస్తున్నారు. సోమశిలను ఒక మంచి ప్రాజెక్టుగా నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారాయన. ఐతే దురదృష్టమేమిటో. ఆయన హయాంలోనే ఈ నెర్రెలు, సొరంగాలు పడి, శేపి పోని పనంతుంటు అవకాశంవస్తుంది. ★

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

రెండు అవకాశాలను వినియోగించుకోవచ్చు. అప్లికేషన్లు కావల్సినవారు హైదరాబాదులోని వివరీతలకమీషనర్ నుండి తెప్పించుకోవచ్చు.

పొదలకూరు -ఎం. శ్రీనివాసరావు ★

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

మన్నమాట. అలాంటివి హైదరాబాద్‌లో కామారెడ్డిలోను, దేశంలో యింకా కొన్ని చోట్లవున్నాయి. అకడామిక్ పరీక్షలు నిర్వహించడం, డిగ్రీలు యివ్వడం కానేమాదు కుంటుంది. అయితే యూనివర్శిటీ నిబంధనలు పాటించకతప్పదు. అంతేగాని ఇతర కళాశాలల్ని అనుబంధం చేయడం గాని వైస్ ఛాన్సలర్‌ను నియమించడంగాని కుదరదు. అదేమీ తెలియకుండా పుట్టపర్తివారు అనంతపురంలోని స్త్రీల కళాశాలను, బెంగుళూరులోని వైట్ ఫీల్డును తమకు అనుబంధంగానిస్తున్నట్లు వి. కె. గోకక్‌ను వైస్ ఛాన్సలర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వం ఆశ్చర్యపోయింది. అభ్యంతర పెట్టింది. పైగా వైట్‌ఫీల్డు విషయమై బెంగుళూరు వారి అనుమతి గాని కైసర్ గ్రాంట్ నియామకం వెల్లడు ప్రభుత్వానికి యూనివర్సిటీకి సంబంధం వున్నా పుట్టపర్తికి యిలాంటి అవకాశంవుంటే, చాలామంది బయలుదేరి ఇలాగే చేస్తామంటారు. ఇప్పటికే మంత్రుల, ముఖ్యమంత్రుల యక్షరద్ద దారాల దెబ్బ చాలా ఎక్కువగావున్నది.

○ ○ ○

అధికారదులు అమాయకంగావున్న ముఖ్యమంత్రి అంజయ్యను ఎలా మోసం చేస్తారనేదానికి ఒక ఉదాహరణ చూడు. సెప్టెంబరునెల రీడర్స్ డైజెస్ట్ ఆంగ్ల మాసపత్రికకు ఒక అనువాదం ప్రకటన రూపంలో వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్షరూపాయలు ఖర్చుపెట్టింది. దాని వలన ప్రయోజనం ఏమిటనేది అలా వుంచండి. కాని అంజయ్య సందేశంతో ఆ ప్రకటన అనువాదం ఆరంభమైంది. అందులో ఏముందో తెలుసా? రీడర్స్ డైజెస్ట్ వారు ఒక అనువాదంవేసి, రాష్ట్ర ప్రగతివిషయం ప్రచురిస్తున్నారని తెలిసినందుకు సంతోషిస్తున్నాను వారి ప్రయత్నం విజయవంతంకావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటువంటి ప్రచారం వుంటుందని తెలిస్తే, పత్రికవారు ప్రతి పేజీ పైన, ఇది ప్రకటన అని ముద్రవేశారు. అంజయ్య పేరిట సందేశం వ్రాసినవారు, ఆయనకు అసలువిషయం చెప్పకుండా వంతకం తీసుకున్నారు. చదువుకున్నవారు సహజంగా నవ్వుకుంటారుగదా దీనికి ఎవరు బాధ్యులు? ఇలాంటి సంతకాలు ఎన్ని పెట్టిస్తున్నారోగదా! అందుకే మన మంత్రుల పేరిట, ముఖ్యమంత్రి పేరిట తరచు ఇంగ్లీషులో తెలుగులో వ్యాసాలు, సందేశాలు చూస్తుంటే, మన మంత్రులు ఎంతటి వ్యాసకర్తలో అనిపిస్తుంది.

7వ పేజీ తరువాయి

ఆయన స్థాపించిందే. ఎందరో ఔత్సాహిక నటులకు ఆయన శిక్షణ యిచ్చేవాడు.

పాపం, 8 మంది పిల్లలు, పేదరికం. నాటక అకాడమీవారికి దయకలగలేదు. పెన్షన్‌కోసం ప్రయత్నిస్తే వారి మనస్సు కరగలేదట.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(పుట్టి)	1525.00
2508	1200 నుండి	1300.00

★

సహకార సంస్థల ఎన్నికలు

అన్నిరకాల గుర్తులు జెండాలు-బ్యాడ్జిలు కటవుట్స్-అన్నీ రెడిగా వున్నవి

సంప్రదించండి

మునిఆర్ట్సు

Reged, UNIT

సంతపేట-నెల్లూరు. ఫోన్ - 1692.



★ విజ్ఞప్తి ★

6—11—81 తేదీ జరుగనున్న సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ఎన్నికలలో

రెవిన్యూ శాఖామాత్యులు

గౌ॥ శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు

బలపరచిన అభ్యర్థిగా బ్రహ్మదేవి ప్రాంతీయ డైరెక్టరుగా పోటీ చేయుచున్నాను ఓటరు మహాశయులు

విమానం గుర్తుపై మీ ఓటు ముద్రవేసి

నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి రైతు సోదరులకు సేవచేసే భాగ్యము కల్గించ ప్రార్థన.

భవదీయుడు

-దువ్వూరు ఆదిశేషారెడ్డి.

31-10-81 నుండి 14-11-81 వరకు నిర్వహించబడుతున్న ప్రపంచ పొదుపు దినము మరియు జాతీయ పొదుపు ఉద్యమ పక్షోత్సవముల సందర్భమున నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు I.A.S గారి సందేశము :-

నేటిపొదుపే రేపటిఆనందం!



కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు

ప్రతి ఒక్కరు సంతోషముతోమందు భవిష్యత్తుకొరకు పొదుపుచేయు అలవాటు చేసుకొనుట ప్రతి ఒక్క పౌరునికి తప్పని సరి. పొదుపుచేయుటద్వారా మాత్రమే ప్రతి ఒక్క సామాన్య కుంటుంబముకోవివారు వారి భవిష్యత్తు లోని అవసరములను తీర్చుకోగలరు. జాతీయ పొదుపు పథకములద్వారా పొదుపుచేసిన ధనం మన దేశం యొక్క ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. ఇటువంటి పొదుపులద్వారా ప్రతి పౌరుడు వాని యొక్క రాబోవు అవసరములను తీర్చుకొనుటయేగాక, దేశాభివృద్ధి కార్యక్రమములలో ప్రముఖపాత్ర వహించిన వారగుదురు మన ప్రధానమంత్రివారు జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ ద్వారా పలు విధములైన పొదుపు పథకములను ఆమలు పరచుచున్నారు. ఆకర్షణీయమైన వడ్డీ మరియు పన్ను మినహాయింపులు ఇచ్చుచున్నారు.

ఈ ఆర్థిక సంవత్సరమునకు మన నెల్లూరు జిల్లాకు రు. 8.18 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులను సేకరించవలయునని లక్ష్యముగా నిర్ణయించినారు. మన జిల్లాలోని అధికారులు మరియు అనధికారుల సహాయ సహకారములలో ఈ లక్ష్యమును సులభముగా సాధించవచ్చును.

పౌరులందరు బాగుగా పొదుపు చేసుకొని, జాతీయ పొదుపు పథకాలలో విరివిగా పెట్టుబడిపెట్టి అన్ని రంగములలో మన దేశమును అభివృద్ధి పరచుకొను మహత్తర కార్యక్రమములో భాగస్వాములు కావలసినదిగా ఇందుమూలమున విజ్ఞప్తి చేయుచున్నాను.

—పొదుపు ఉద్యమ పథకములలోని ముఖ్యాంశములు—

పథకము పేరు	వడ్డీ రేటు	ముఖ్యాంశములు
1) పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు	5½ శాతం వన్నులేని చక్రవడ్డీ	11,118 ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వబడును. లక్ష రూపాయలు ప్రథమ బహుమతి 5 వ్యక్తిగత బహుమతులు ఒక్కొక్కటి రు. 50,000/-లు. రు. 200/-లు కనీస బ్యాలెన్సు ఉండవలయును. చెక్కులు పద్ధతి కూడా కలదు. అందరికీ అందుబాటులోని పథకం.
2) 10 సం॥ పోస్టాఫీసు కుముులేటివ్ టైం డిపాజిట్ ఖాతాలు	6.75 శాతం వన్నులేని చక్రవడ్డీ	డిపాజిట్లమీద ఇన్‌కంటాక్సు రిబేటు ఇవ్వబడును. ప్రతి రు. 100/-ల ఖాతాలకు రు. 18 932/- లు వచ్చును.
3) 15 సం॥ పబ్లిక్ ప్రావిడెంటు ఫండు ఖాతాలు	8.5 శాతం వన్నులేని చక్రవడ్డీ	డిపాజిట్లమీద ఇన్‌కంటాక్సు రిబేటు ఇవ్వబడును. మరియు డిపాజిట్లకు కోర్టు జప్తులు వర్తించవు. ఈ ఖాతాలు హెడ్‌పోస్టాఫీసులలో మరియు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో ప్రారంభించవచ్చును.
4) 7 సం॥ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు (8వ ఇష్యూ)	8.5 శాతం వన్నులేని చక్రవడ్డీ	ప్రతి రు. 100/లు—రు. 166.50 లు అగును.
5) 6 సం॥ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు (8వ ఇష్యూ)	12 శాతం చక్రవడ్డీ లేక 10.92 శాతం సామాన్య వడ్డీ	ప్రతి రు. 100/-లు—రు. 201.60 లు అగును. అవగా 6 సం॥లలో పెట్టుబడి రెండింతలకంటె ఎక్కువగును.
		ఈ నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను 3 సం॥ల తరువాత తగిన వడ్డీతో వగదు చేసుకొనవచ్చును. ఈ సర్టిఫికేట్లను సెక్యూరిటీగా క్రింద తాకట్టు పెట్టవచ్చును.
6) 6 సం॥ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు (7వ ఇష్యూ)	12 శాతం	వడ్డీ ప్రతి ఆరు నెలలకొకసారి చెల్లించబడును.
7) 5 సం॥ల పోస్టాఫీసు రికరింగు డిపాజిట్ ఖాతాలు	10.5 శాతం చక్రవడ్డీ	రు. 10/-ల ఖాతాలు రు. 778.10 అగును. నిర్ణీత పథకం క్రింద నెలకు రు. 20/-ల వరకుగల ఖాతాలు ద్వారా లైఫ్ రిస్కుకూడా కవరు చేయబడును. మీ పిల్లల పై చదువులకు, పెళ్లిండ్లకు, గృహనిర్మాణము మొదలగు ఆవసరములకు చాల ఉత్తమమైన పథకము.
8) పోస్టాఫీసు టైం డిపాజిట్లు 1 సం॥ డిపాజిట్లు 2 సం॥ డిపాజిట్లు 3 సం॥ డిపాజిట్లు 5 సం॥ డిపాజిట్లు	8½ శాతం 9½ శాతం 10½ శాతం 10½ శాతం	వడ్డీ ఆరు నెలలకొకసారి లెక్కకట్టి ప్రతి సంవత్సరము ఇవ్వబడును.

★★★ -జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ. ★★★

ఇండ్ల స్థలం అమ్మబడును

నెల్లూరు స్టోన్‌హౌస్ పేటలో మూడి 250 అంకణముల స్థలము అమ్మకమునకు వుంది.

వివరములకు:

పి. వి. నారాయణరావు

1/504 లింగాలవారివీధి

సంతపేట - నెల్లూరు-2

సుమ్మీత్ మిక్సర్లు

Sumeet®



WITH

Life Long Free Service

- నెల్లూరు జిల్లా డీలర్లు -

బాబు ఎలక్ట్రానిక్స్

నెల్లూరు. ఫోన్ 78 & 1212

వేలము నోటీసు

గ్రామపంచాయితీ కార్యాలయం

కోవూరు

Roc No.452/81 A3

Date- 28-10-81

నెల్లూరు జిల్లా, కోవూరు గ్రామపంచాయితీ బి. నెం. రోడ్డులో తే 7. 0.81 దిన కోంబడిన (8 అంకణం బర్రె పల్లపాటు, 3'6" ఎత్తుగలది తెల్లనిపొడుగుగలది) బర్రెకు యింతవరకు సొంతదారుడు ఎవరు రానందున తేది 10.11.81న ఉదయము 10 గంటలకు కోవూరు గ్రామపంచాయితీ కార్యాలయమునందు బహిరంగముగా వేలము వేయబడునని తెలియజేయడమైనది. వివరములు ఆఫీసు పనివేళలందు వచ్చి తెలిసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

కోవూరు డి॥ ము కోర్టులో

E P. 189/1974

O.S. 78/69

బొల్ల సుబ్బారామయ్య -వాదిDHR

వగైరా చిన్నయ్య -వగైరా ప్రతివాదులు

JDRS

ఈ క్రింది షెడ్యూలు దాఖలా 1 వ ప్రతివాది బాబూకా ఆస్తిని కోర్టువద్ద 2.11.81 తేదిన ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడునని యావన్మందికి తెలుపడమైనది.

ఆస్తి షెడ్యూలు

కోవూ.తాలూకా చౌటపల్లి గ్రామములో మాగాణి పట్టా నెంబరు 118 సర్వే నెం. 105/1 పూర్తి విస్తీర్ణం 0.73 అను మేం 0.73 పట్టా నెం 330 సర్వే నెం. 105/1 పూర్తి విస్తీర్ణం ఎ 1.85 లో తూర్పు 0.93 సెంట్లు పట్టా నెం. 8/292 సర్వే నెం. 109 బి పూర్తి విస్తీర్ణం ఎ 1.74 లో మధ్యం 0.66 సెంట్లు మొత్తం ఎ.1.95 సెం.

D.H.R. Value Rs 5000

Amina Value 7600

—కొండి సుబ్బరామయ్య

వాది అడ్వకేటు

ఐ. ఆర్. 20

వరి విత్తనం

అమ్మబడును.

వివరములకు

కొండా కృష్ణారెడ్డి

నార్తుమోపూరు

పోస్టు: అల్లూరు 50.

శ్రీకాళహస్తి డి॥ ము॥ కోర్టులో

I. A. 863/81 O. S. 347/81

కూనాటి సుబ్బయ్య -వాది.

AND

1. చింతా మునెయ్య,
2. చింతా చిన్నమునెయ్య
3. కోతూరు మునిచంద్ర
4. జంగం వెంకటయ్య
5. ఒంటరి మునెయ్య
6. కూనాటి రామయ్య
7. కూనాటి వెంకటయ్య
8. కూనాటి రాగయ్య
9. కూనాటి రంగయ్య
10. మద్దు వెంకటముని
11. గాజం పెద్దయ్య -ప్రతివాదులు

- నోటీసు ప్రకటన -

పై దావాలో వాదియైన కూనాటి సుబ్బయ్య ప్రతివాదు 1వ చింతా మునెయ్య వగయిరాల మీద మరియు వెంకటంపాళెం గ్రామ కాపురస్థుల మీద వెంకటంపాళెం గ్రామంలో యుండు భూమి సర్వే నెం. 108లో 3 ఎకరములు విస్తీర్ణం విషయమై రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలు చేసియున్నారు. సదరు వెంకటంపాళెం గ్రామ కాపురస్థులకు ఏ విధమైన ఆక్షేపణ ఉన్న యెడల సదరు 12.11.81 తేది ఉదయం 11 గంటలకు సదరు కోర్టులో హాజరయి తమ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడును.

—ఏ. ఎస్. గోపాలకృష్ణదాస్,

వాది అడ్వకేటు.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. P. No: 71/81

పొమ్మిన ఆదిశేషయ్య -పిటీషనరు

ఎదిరి

1. పొమ్మిన సుబ్బరామయ్య
2. పొమ్మిన సుబ్రహ్మణ్యం,
3. చిన్ని ఆదిశేషమ్మ -రెస్పాండెంట్లు

- జనరల్ నోటీసు -

పై నంబరు పిటీషనరు మేనత్తయూ, రెస్పాండెంట్ల అక్కయ్యను అయిన జంగాం ధనలక్ష్మమ్మ 21.11.78 తేదిన వ్రాసిన రిజిష్టర్డు వీలునామా ప్రకారము, పై నంబరు పిటీషనులో వర్ణింపబడిన సదరు జంగాం ధనలక్ష్మమ్మ పేరుతో బ్యాంకులలో వుండు మొత్తములకు పై నంబరు పిటీషనరు, రెస్పాండెంట్లు వారసులన్ని. పిటీషనరుకు సంబంధించిన వంతవరకు తన 4వ భాగమునకు వారసత్వపు సర్టిఫికేటు యివ్వవలసిందిగా కోరుతూ పై నంబరు పిటీషనరు, పిటీషను దాఖలు చేసికొనియున్నందున ఇందు విషయమై, పై నెంబరు రెస్పాండెంట్లకుగాని యితరులకుగాని ఆక్షేపణలుయున్న యెడల 17.11.81 తేదిన ఉదయం 11 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవలెనని. లేనియెడల సదరు పిటీషను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని, యిందుమూలముగా తెలియజేయడమైనది.

—పి. తుళ్ళుంతేశన్,

పిటీషనరు అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

జనకమ్మ చేత్ని సన్మానం

జనకమ్మ చేతి యీ శ్రీ శివారెడ్డి
పట్టెరెళ్ళ పూలువత్రి అంటి
పళ్ళ రకరకాల ఫలహారములతోటి
విందుజెట్టె కాఫీ మందుతోటి

బాలకాలమైంది పళ్ళదుమాట్లాడి
నోరువెరరి పెద్దవారిప్రేమ
యింతదూరమొచ్చి యీ మాట నేనంటె
వాగిరిజులు మీరు నవ్వుతారు

అరటిపళ్ళు ఐళ్ళ, ఆకలొక్కటు ఐళ్ళ
మాకు మల్లెపూల మాలలిళ్ళ
మొక్కులాదిసిరు, మోజులు బెదిరి
సుబ్బరావు! కవికి దబ్బునిచ్చె

విందుగూర్చె చెరికి పీటవాయిద్యతో
ముచ్చటైనపాట ముందుకొచ్చి
అదరిద్దసొత్తు అర్పెనపాటైన
అందమైన పుసుపుదేది ఊళ్ళు

నాటుపూరముకవిని నన్ను పేమన్నంటె
సభలోనిలిచి యూజీ సరిక్కరిసై
నవ్వుకుంది యువతి నాకెందుకొచ్చింది
చిన్నతరముమీతె, సెలవు, పోతె

పోతన కవితాప్రశస్తి

మన కథాప్రపూర్ణ మన పూల అధిప
త్యమ్ము క్రింద బి. వ. పాల్గొంత
కదపు పెద్దరచ్చ తర్వాత విపరీత
నున్న మంచిపెద్ద విన్నవిస్త

అలవెందులందు అమ్మలాన్ని వెనల్లి
తేటగీతలందు తేనెలోని
సీసముల్లో గొప్ప శిల్పాన్ని తెక్కాడు
పోతరాజా, పొగడనారమె

పాలకోవకన్న పడిరెట్లు మధురమ్ము
వేయిరెట్లు మృదువు వెన్నకన్న
పీడరాగవతము వినోదపరచియింత
పుట్టలోదు తెలుగు మట్టిమీద

వియ్యాగివో వైరివో
అయ్యాది మాకవసరంల అపురూపము నీ
తియ్యని రచనలు, నీకిసె
వెయ్యార్లు జోహార్లు వేనవేల మొహార్లు

శ్రీరామమూర్తి భట్టము
రారమ్మని పిలిచి కవుల రామరామ! శే
సీరిన్ని గుక్కదడపం
నారికేళపాకమింతె నాయకులంతే

హెచ్. కె బాబుగారు! ఏముద్దు నీసొత్తు
చిల్లిగవ్వమాట చిన్నమనవి
మనిషికొక్కటుకరా మాగాణి దయచెయ్య
ఏటి వాటక్క కాదిఎద్దులియ్య

రమణరావుగారి జమునమ్మ దయచేసె
అడుగుపెడితె సభకు హాజరైతె
భట్టముకుటొయ్య పెట్టారు దణ్ణాల
నాటిదీ తెక్కలోదిగాదు

★

చీకటిలో... (2 వ పేజి తరువాయి)

మి దినవారొచ్చారు రంగస్థలానికి - అని జనం రోజూ అనుకుంటూ విస్సహాయులై వున్నారు. వారికి దారిచూపించేవారే దేశభక్తులు. అట్టివారి సేవాతత్పరతమీదనే ఈదేశపు భావిభాగ్యోదయం ఆధారపడి వున్నది.

ఒకర్ని ఒకరు ఎగతాళి చేసుకునే సమయంకాదిది సభురిని కూడగట్టుకుని. పంచకూళ్ళ కషాయంచేసి, నెగ్గుతావా అని ఒకరంటే, ఏకచ్ఛత్రాధిపత్యంలో వుండే కల్లోలం పరంపరను మరొకరు తెగనాడితే ఏం ప్రయోజనం? ఈ వాదోపవాదాలవల్ల సమస్యలు పరిష్కారంకావు.

అందరం చీకట్లో చింకులాడుతున్నాము. ఇక వెలుగులోకి పోదాంపదండి. చిత్తశుద్ధితో ప్రజాసేవచేసే మార్గాన్ని అనుసరించి దేశాన్ని గట్టెక్కించాలి పదండి.

° ° °

ఎవరీ బింద్రన్‌వాలే? పంజాబ్‌లోని సాంఘిక, ధార్మిక, రాజకీయ సిక్కు శక్తులన్నీ ఏకోవిధాన ఆశక్తి అదరించి వర్తించవలసిన పని ఏమి వచ్చింది? ఇంతలో ఖలిస్తాన్ గొడవ ఏమైపోయింది? ఎవరు ఆ ప్రతిపాదనకు అనుకూలురు, ఎవరు వ్యతిరేకులు? అంతా అయోమయం. ఈ వివాదమెందుకంటే తెలియదా? మంచిని కోల్పోవలె ముగ్గురపెద్ది. రెండు వేళ్ళు చూపించి, ఒకటి నేలమీదగిని దానిని తెరిపి వేసిన ఒక విచిత్ర వ్యక్తి కథ లోగడ అందరం విన్నాం. పంజాబ్‌లో ఇప్పుడది నిజమైనది.

ఇటీవల 'ఇలస్ట్రేటెడ్ వీక్లీ' మాస పత్రికలో స్వామి ఆనందపెద్ద ఒక చక్కని వ్యాసం వ్రాశారు. దేశంలో కావలసినది అక్కరలేనివి చాలా పెరుగుతున్నవి కాని శీలం (Charactor) పెరగడంలేదన్నారు. నిజానికి అది తరిగిపోయింది. తరిగిపోకముందే మేల్కొనడం మంచిది.

మనదేశంలో వ్యవసాయికంగా గానీ, యాంత్రికంగాగానీ చిన్నా- పెద్దా పను లన్నింటా ప్రథమస్థానంవంటాబడి. వారు క్రమించి, సెంకలేందేమిలేదు. కాని, దేశమంతలా తరిగిన శీలం అక్కడమాత్రం పెరగడం సహజమా?

బింద్రన్‌వాలే పద్ద ఒక చెడు అలవాటు లేదు. పవిత్రమైన జీవితం గడపవలెననే ఒక నిష్కోపము అతడు చెందినవారు. వయసు 35. ఇంతకుపూర్వమే అకోపకు చిన్నతనంలోనే అతడ్ని యోగ్యతయుండి పెద్దగాచేసినారు. చివరకు ఇంత పవిత్రుడూ నిరంకారీ బాబా. లాలా జగత్‌నారాయణంను దోరతిలు విరోధించారు. తన పావిత్ర్యం సిక్కు ప్రత్యేకతలో వుందని అతడి నమ్మకం. విశాలమైనరంగాన కృషిచేసి, సిక్కులు మిగిలినవారితోకలిసి కృషిచేసి అందరి అభ్యుదయానికి పాటుబడవలెనని నిరంకారీ బాబా, లాలా జగత్‌నారాయణగారల దృక్పథం.

కాని, సంకుచితమార్గం గర్వకారణమై ఇంతవరకు వచ్చింది కథ ఆ మార్గంలో నుంచి వచ్చిందే బింద్రన్‌వాలే చర్య.

ధార్మికంగా నిరంకారీ బాబా, సామాజిక-రాజకీయరంగాన హిందూస్తాన్ సమాచార పత్రికలద్వారా లాలాజగత్‌నారాయణ విశాలమైన భారతీయ- మానవీయ దృష్టిని బోధించారు. సిక్కు ప్రత్యేకవాదులు మినహా అందరూ దానిని ఆమోదించారు.

ఇక ఇప్పుడు ప్రత్యేకవాదాన్ని విసర్జించి, సిక్కులంతా జాతీయధారా స్రవంతిలోకి కలిసిరావడమే కర్తవ్యం. అందుకు సాయపడడం అందరి ధర్మం.

★

ఈ వారం

(3 వ పేజి తరువాయి)

దేవురిపొత్తును పైన్ను ఉత్పత్తికి వినియోగించే ఆలోచన రావడం మెచ్చుకోదగిందే.

మళ్ళీ కలుస్తాయా?

ప్రతిపక్షాలన్నీ మళ్ళీ కలుస్తాయా? జనతాప్రయోగం మరొకసారి చేస్తాయా? జనతా తెరహాలోకాకపోయినా, ప్రతిపక్షాలన్నీ ఒకవేదికమీదకుతెచ్చి, కాంగ్రెసును సమైక్యంగా ప్రతిఘటించాలనే పథకం ఒకటి సన్నుతున్నారు. దీనికి జనతా నాయకులే సూత్రధారులు. శరద్ పవార్ కాంగ్రెసు, లోక్‌దళ్ వారికి అనుకూలమే. భారతీయ జనతాపార్టీ సహజంగానే మొక్కెదురుకదా?

★

దీపావళి శుభసందర్భంలో

కృతజ్ఞతలు

నా గురువుగారు. కంటివైద్యనిపుణినిగా నా విజయానికి కారకులు, కంటివైద్య విశారదుడుగా అగ్రస్థానమలంకరించిన

డాక్టర్ కె. బాలకృష్ణమూర్తి M. S., D. O (కర్నూల్) గారికి

డాక్టర్ డి. లక్ష్మణస్వామిరెడ్డి M. S. D. O. కంటి వైద్యనిపుణుకు, కర్నూలు వైద్యకళాశాల గారికి

నాకు స్థానము కల్పించిన నెల్లూరులో కంటి వైద్యనిపుణులు

డాక్టర్ పి. రఘురామరెడ్డి M. S., D. O. గారికి

అశేష మిత్రకోటికి, ప్రజానీకి నా కృతజ్ఞతాంజలులు సమర్పించుకొనుచున్నాను.

-డాక్టర్ ఇ. వసంతమూర్తి

M.B.B.S.,M.S.(OPH)

కంటివైద్యనిపుణులు

వి. ఆర్. కాలేజి ఎదురుగా-నెల్లూరు

ఇది అవార్డుల సీజన్!

వంశవృక్షమే ఉత్తమచిత్రం-నందికి మాత్రం నోచుకోలేదు!

కొలను బ్రహ్మానందరావు

ఇది అవార్డుల సీజన్: అఖిల భారత సంఘాలు, సాంస్కృతిక సంస్థలతో పాటు ప్రభుత్వం కూడా ఈ ఏటి అవార్డుల ప్రకటించింది. అన్ని సంఘాలూ వంశవృక్షమే ఉత్తమ చిత్రంగా ఎంచాయి. అయితే ప్రభుత్వం మాత్రం 1980 లో ఉత్తమ చిత్రాలేవీ లేవని తేల్చిపారేసింది. వంశవృక్షానికి 'నంది' ప్రైజ్ చేజారిపోయింది.

1980 సంవత్సరానికి ప్రతిసంవత్సరం అవార్డులిచ్చే ఫిలింఫాన్స్ అసోసియేషన్ మద్రాసువారు అక్టోబరు 18 వ తేదీన యూనివర్సిటీ సెంటినరీ హాల్లో బహుమతుల ప్రదానోత్సవాన్ని జరిపారు. తెలుగులో ఉత్తమచిత్రంగా 'వంశవృక్షం' ఉత్తమ దర్శకుడుగా అభిరుచిగల దర్శకుడు బాపు ఉత్తమ నటుడుగా శోభన్‌బాబు, ఉత్తమ నటిగా జయప్రద మెమెంటోలందుకున్నారు.

కళాసాగర్ వారుకూడా 1980 సంవత్సరం ''ఉత్తముల''ను ప్రకటించారు. ఉత్తమ చిత్రంగా 'వంశవృక్షం' ఉత్తమ ప్రశంసనీయమైన నిర్మాతగా జగదీశ చంద్రప్రసాద్ (''స్వప్న'') ఉత్తమ దర్శకుడుగా బాపు (వంశవృక్షం) ఉత్తమ ప్రశంసనీయ దర్శకుడుగా యు. విశ్వేశ్వరరావు (హరిశ్చంద్రుడు) ఉత్తమ నటుడుగా ఎన్. టి. రామారావు (సర్దార్ పాపారాయుడు) (ఎన్. టి. రామారావు తాను, బెంట్‌లో పాల్గొనేదిలేదని, తన నెవరూ ఎన్నుకోవద్దనీ ఇదివరకు ప్రకటించారు. అందరూ యిది పాటించారు. మరి ఈసారి ఆయన్ను ఎందుకు ఎన్నుకున్నారో తెలీదు) ఉత్తమనటిగా జయప్రద (సీతారాములు). ఉత్తమ కేరెక్టర్ నటుడుగా ప్రభాకరరెడ్డి (హరిశ్చంద్రుడు) ఉత్తమ కేరెక్టర్ నటిగా శారద (సర్దార్ పాపారాయుడు) ఉత్తమ హాస్యనటుడుగా చక్రవర్తి (గోపాలరావుగారి అమ్మాయి) ఉత్తమ హాస్యనటిగా రమాప్రభ (బుచ్చిబాబు) ఉత్తమ కథకుడుగా మాదాల రంగారావు (యువతరం కదిలింది). ఉత్తమ గేయరచయిత దాసరినారాయణరావు (తొలి సంజవేళలో) ఉత్తమ గాయకుడుగా బాల

—కొరవ 18 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

జె. రఘురాం — కలువాయి
'ఏక్ దూజే కేలియే' హిట్టయిన తర్వాత కమలహాసన్ మరేదైనా హిందీచిత్రంలో నటిస్తున్నారా?
★ రీనారాయ్ అక్కి నిర్మిస్తున్న చిత్రంలో నటిస్తున్నాడు. అదిగాక యింకా ఆయిదారు చిత్రాల్లో బుక్ అయ్యారు.

కె. వి. సత్యనారాయణ — గూడూరు
'మరో కురుక్షేత్రం' మాదాల రంగారావు సొంత చిత్రమా?
★ కాదు.

ఆర్. నాగరాజా — బుచ్చి
అక్కినేని, వందమూరి మార్కెట్ రేటు ఎంత?
★ అక్కినేనికి రెట్టింపు ఎన్.టి.ఆర్.

టి. పార్థసారధి — ఊటుకూరు
దర్శకుడు శ్యామ్ బెనగల్ తెలుగు వాడని, ఆయన అసలుపేరు బెనగల శ్యామసుందరరెడ్డి అని విన్నాను. నిజమేనా?
★ ఆయన కన్నడ రాష్ట్రానికి చెందిన వ్యక్తి.
II) మద్రాసు సెన్సార్ బోర్డుకు బొంబాయి సెన్సార్ బోర్డుకు తేడావుందా?
★ బొంబాయిలో ఉన్నది కేంద్రకార్యాలయం. మద్రాసులో ఉన్నది ప్రాంతీయ కార్యాలయం. ప్రాంతీయ కార్యాలయం చేసిన నిర్ణయాలను కేంద్ర కార్యాలయం వారు మార్చవచ్చు.

> **ప్రశ్నలు**
> ఈ తిరునామాకు పంపండి—
> కొలను బ్రహ్మానందరావు
> 20, దొరస్వామి గ్రామణివీధి,
> మద్రాసు - 600 024

వి. సూర్యారావు — శ్రీకాకుళం
'అల్లూరి సీతారామరాజు'లో ఒక స్టిల్ పంపమని కృష్ణకు రాస్తే జవాబేలేదు. కారణమేమిటంటారు?
★ నిర్లక్ష్యం.

టి. లతావిరంజని — వెల్లూరు
ఈ దర్శకుల తిరునామాలు తెల్పండి.
.పి. చంద్రశేఖరరెడ్డి, కె బాలచందర్, వి. మధుసూదనరావు.

—కొరవ 13వ పేజీలో

నేను ఇంక త్రాగను-రాజబాబు!

రాజబాబు జన్మదినోత్సవం అక్టోబరు 20 తేదీన స్వగృహంలో ఏకాంగా జరుపుకున్నారు. ప్రతిసంవత్సరం అలా జరుపుకోవటం ఆయనకు అలవాటుకి. ఆరోజు ఆయన పేదలకు అన్నదానం చేశారు. మధ్యాహ్నం బంధుమిత్రులతో కలిసి భోజనంచేశారు.

సాయంకాలం పాత్రికేయులను, మిత్రులను సమావేశపరచి ముచ్చటించుకున్నారు. ఆ సమావేశంలో అల్లు రామలింగయ్య కూడా పాల్గొన్నారు. ఆయన్ను రాజబాబు నూతనవస్త్రాలతో సత్కరించారు. రామలింగయ్య మాట్లాడుతూ "రాజబాబు యీ మధ్య చిత్రాల్లో కనిపించటం తగ్గింది. అతనులేని లోటు ఎవరూ భర్తీచేయలేకపోయారు. ఆయనకోసం అది అలాగే వుంది. దర్శకనిర్మాతలు హాస్యాన్ని కూడా హీరోహీరోయిన్లవరంగానే చిత్రాల్లో చొప్పిస్తున్నారు. రాజబాబు నవ్వంగావుండే అతనిస్థానం అతనికెప్పుడూ వుంటుంది. దానికి అతను కృషిచేయాలి' అన్నారు.

జాగర్లమూడి మాట్లాడుతూ- ఉపన్యాసాలిచ్చే సభకాదు యిది, కాని రాజబాబుకు ఈ జన్మదినసందర్భంగా ఒక సూచనను మాత్రం చేయదల్చుకున్నాను. రాజబాబు నగలు త్రాగటంమానేసి, సినిమాల్లో నటించేందుకు కృషిచేయమని; త్రాగుడు మానమని నేను చెప్పను. దాన్ని రాత్రికే పరిమితంచేసి, పగలు సినిమాల్లో నటించమని ఈ జన్మదిన సందర్భంగా ఆ విషయాన్ని రాజబాబు యిప్పుడు ప్రకటిస్తే సంతోషిస్తానని చెప్తున్నాను' అన్నారు.

తర్వాత రాజబాబు మాట్లాడుతూ "శ్రేయోభిలాషులు సూచనలిచ్చారు.

—కొరవ 12 వ పేజీలో



నాటకసభ

[5వ పేజి తరువాయి]

కెవ్వన మంజూరుచేశారట నెల్లూరు నాటక పరిషత్తు గ్రాంటు యిస్తామన్నారు. ఇంకా నాటకరంగ పునరుజ్జీవనానికి ఏమేమో చేస్తామంటూ ఊరించివెళ్లింది. కేంద్రమంత్రి వారితో అంటూ అమెరికాపర్యటన నాటక అకాడమీ ఉపాధ్యక్ష కార్యదర్శులు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, శ్రీ కృష్ణంరాజు, వల్లూరు శ్రీ రామకోటి నర్సిరాజు కూడా మాట్లాడారు. తొలుత నాటకసభ కార్యదర్శి శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి, తిరుపతి టి. ఎ. ఆర్. ఒ. శ్రీ చంద్రశేఖరయ్య వందనాలు; తర్వాత ఒంగోలు శ్రీ హరవర్ బృందం 'ఆత్మగానం' అనే నాటిక రమణీయంగా ప్రదర్శించింది. నాటకసభ అధ్యక్షుడు శ్రీ అఖిల్ రెడ్డి వెయ్యి నూటపదహార్లు, నాయుడుపేట, మాల్యాదపేట సమితి ... శ్రీ ఎం. వి. రామారెడ్డి, శ్రీ వేనాటి సుబ్బారెడ్డి వెరసి ఐదేసి వందలు విరాళం ప్రకటించారు.

o o o

అనంతరం కార్యక్రమాలు ఉదయం 11 గంటలకు జిల్లా సాంస్కృతిక వ్యవహారాలమండలి (ఇది పరోక్ష సర్కారు సాహిత్య సేవాసంస్థ) అధ్యక్షులైన టి. వి. వాల్లో జరగనున్న కవులు, కళాకారుల సమావేశం రెండుగంటల ఆలస్యంగా ప్రారంభం కావడంతో మొదలయ్యాయి. కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు అధ్యక్షతన ఆ సభలో తొలిసారిగా రంగస్థల కళాకారులు తమ ఇబ్బందులు వెలిబుచ్చుకున్నారు. రంగస్థలంనుంచి ఇమ్మహామహులందరూ వారు కోరికలో ఏం చేసే ... అందరూ ఎల్లాగోలా బ్రతుకు మెరుగైనది ఒక్కసారైనా రంగుపేయించుకొని కళా కారులనే ముద్రవేయించుకోరు.

ఈ సభలో కూడా మంత్రి శ్రీ రాట్టం, శ్రీమతి జమున మాట్లాడారు; విషయం మాత్రం అదే.

తర్వాత సాయంకాలం టి. వి. హాల్లో సర్కారు వారి సాహిత్యసేవ - పోతన జయంతి కళాప్రపూర్ణ డాక్టర్ మరుపూరు కోదండరామరెడ్డి అధ్యక్షతంచారు; కాపలి జనహిత్ రాజకీయుడు శ్రీ ఎస్. వి. భుజంగరాయశర్మ రాగవతే దొమ్మత్యాన్ని గూర్చి ప్రసంగించారు. మంత్రి శ్రీ రాట్టం పోతన స్మృతిచిహ్నంగా ఒక శిలావిగ్రహం నెలకొల్పాలంటూ, వచ్చే ఫిబ్రవరిలో పోతనపేర పోస్టల్ స్టాంపుల విడుదల చేస్తారని చెప్పారు. శిలావిగ్రహాలు, కాకపోతే తపాలాబిళ్లలు.ఇవి మనసర్కారు వారికిచేతనైనవి, వాటితో గొప్ప సాహిత్య సేవచేసినట్లు సంబరపడిపోవడం మనవారి అలవాటు. శ్రీ రాట్టం వాటితోపాటు భాగవతంమీద సదస్సునుకూడా ఏర్పాటుచేయమంటూ సెలవిచ్చారు.

తదనంతరం జరిగిన కవి సమ్మేళనంలో శ్రీ కొండా రామచంద్రారెడ్డి, శివారెడ్డి, కావలి పల్లి, పెన్నేలకంటి రాజేశ్వర ప్రసాద్, కుమారి గిరిజ, డి. ఇ. ఓ. శ్రీ జనార్దనరావు, గిరిజన సంక్షేమశాఖాధికారి శ్రీ ఎ. సాహారావు పాల్గొన్నారు. శ్రీ మోహా వందనాలతో సభ ముగిసింది.

దీనికిముందు టి. వి. హాల్లోనే జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనాపథకం సమీక్ష. కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు అధ్యక్షించారు, మంత్రి రాట్టం ప్రసంగించారు.

ఉదయం మంత్రి నెల్లూరు నవ్వేదారిలో బుజబుజనెల్లూరులో గిరిజన సంక్షేమశాఖ వారి రావం అల్లకంకేంద్రాన్ని ప్రారంభించారు. బుజబుజనెల్లూరు గిరిజన కాలనీలో ఇరవైమంది స్త్రీలకు గిరిజన సంక్షేమశాఖ రావం అల్లకంలో శిక్షణయిచ్చింది. మన గిరిజన స్త్రీలకు యిట్లాంటి శిక్షణ యివ్వాలంటే మాటలు కాదు. వాళ్ళ కిటువంటివాటిమీద నమ్మకం ఏర్పర్చడమే కష్టం. గిరిజన సంక్షేమశాఖాధికారి శ్రీ ఆదిరం సాహారావు ఇది తన సొంతపనిగా భావించుకుని, వాళ్ళను నయానా భయానా వట్టుకొచ్చి, శిక్షణ యిచ్చారు. అమూల్య కృషి. ఇందులోనే కాదు; మొత్తం గిరిజన సంక్షేమ కార్యక్రమాలలో- ప్రశంసనీయం.

సభను కావలసభ్యుడు శ్రీ మన్నవ వెంకటరత్నంనాయుడు అధ్యక్షించారు.

తర్వాత మంత్రి శ్రీ రాట్టం నెల్లూరులో "సిపాల్-" అనే సినీ అభిమానుల సంఘం లయన్స్ డిస్ట్రిక్టు గవర్నర్ శ్రీ పి. వి. కృష్ణయ్య పేర స్థాపించుకొన్న కార్యాలయాన్ని ప్రారంభించారు.

మొత్తమ్మీద రాట్టంగారి ఒక్కరోజు రాకపోకలనుచూస్తే, ఇంతటి అనర్థపజ్ఞ దిక్కు ఈకాలం యేమిటా అనిపించకతప్పదు. అదీ సంగతి.

★

జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

13 మందే పుందరంపల్ల పరిశీలనకు మోదేలు చూపడంకోసం ఐదుమందితోనే కమిటీలు ఏర్పాటుచేశారు. ఇది గ్రహించి ప్రతిపక్షం సమావేశానికి రాలేదు. అందువల్ల ఎన్నికలు పల్లేరుమీద బండివలెగా సాగాయి. ఇదీ ప్రజాస్వామ్యమంటే.

కాంట్రాక్టు కమిటీకి సయ్యద్ సలీం, ఎం. ఉదయభాస్కర్, షేక్ రహంతుల్లా పి. నటరాజయ్య, బి. సాయిబాబా; ప్యానల్ కమిటీకి కె. చంద్రమోహనరెడ్డి, పి. హెచ్. సత్యనారాయణ, బి. నాగేశ్వరరావు, డి. రాజశేఖరమూర్తి, చల్లా రమణమ్మ ఎన్నికయ్యారు. జిల్లా గ్రంథాలయసంస్థకు ప్రతినిధిగా ఎస్. ఎ. రాల్మి ఎన్నికయ్యారు.

ఈ సమావేశంలోనే మునిసిపాలిటీకి ఎన్వైరన్మెంట్ స్కీంక్రింద 20 లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. రాలా

పంచాంగం

గురు మౌఢ్య నివృత్తి

నవంబరు 2 తేదీతో గురుమౌఢ్యము పోవును.

నిర్దుష్ట వాస్తుముహూర్తం

నవంబరు 4 తేదీ కార్తీకశుద్ధ సప్తమి బుధవారం శ్రవణనక్షత్రము ఉదయం 10.01 గంటలకు గృహనిర్మాణ, దేవాలయారంభ, దేవతాప్రతిష్ఠ సమస్త శుభకార్యములకు నిర్దుష్ట ముహూర్తము.

స్వాతికార్తె

నవంబరు 6 వ తేదీ పగలు 3.38 గంటలవరకు స్వాతికార్తె వుండును.

అక్టోబరు తిథి

31 శని తదియ ఉ. 8.10 గం. వరకు
నాగులచవితి

నవంబరు తిథులు

1 ఆది చవితి ఉ. 8.16 గం. వరకు
2 సోమ పంచమి ఉ. 10.11 గం.వరకు
3 మంగళ షష్ఠి ఉ. 10.40 గం. వరకు
4 బుధ సప్తమి మ. 12.45 గం.వరకు
కోటిసోమవారము
5 గురు అష్టమి మ. 1.21 గం. వరకు
6 శుక్ర నవమి మ. 1.28 గం. వరకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

★

కోరమాండల్ వారి కొత్తరకం కోళ్ళు!

వ్యవసాయిక పరిశ్రమల రంగంలో అపూర్వ ప్రగతి సాధించిన కోరమాండల్ ఇండగ్ కంపెనీ, ఒక కొత్తరకం కోడిపిల్లను తయారుచేసింది. అమెరికాలో ప్రసిద్ధిచెందిన హెచ్ ఆర్ ఎన్ కంపెనీ సహకారంతో వీటికోడిపిల్లను ప్రవేశపెడుతున్నారు. అతితక్కువమేతతో అత్యధిక గుడ్లుపెట్టడం దీని ప్రత్యేకత. 78 వారాలలో 305 గుడ్లు పెట్టుందట ఇది. అంతే కాదు- ఇతర కోళ్ళన్నిటికన్న దీన్ని పెంచడం సులువు అని కంపెనీ కోళ్ళశాఖ. వెట-హార్మ్ అధికారి రాస్తున్నారు.

★ మనవి ★

నెల్లూరు సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ఎన్నికలు

(భూమి తనఖా బ్యాంకు)

ఓటరు మహాశయులారా !

6-11-81 తేదీ శుక్రవారము జరగనున్న నెల్లూరు సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు పరిపాలనకొరకు డైరెక్టర్లను ఎన్నుకొనుటకు జరగనున్న ఎన్నికలలో బ్యాంకుపరిధిలోనున్న గ్రామాలను 11 నియోజకవర్గాలుగా విభజించి ఆ నియోజకవర్గ కేంద్రములలో ఆయా గ్రామములలోని ఓటర్లు ఒక్కొక్క డైరెక్టరును ఎన్నుకొనవలసి ఉంది. ఈ క్రింద కనుపరచిన మా అభ్యర్థులు ఆయా నియోజకవర్గములలో వారికిచ్చిన గుర్తులతో పోటీ చేయుచున్నారు.

ఆ నియోజకవర్గములలోని సహృదయులైన ఓటరు మహాశయులు బ్యాంకు అభివృద్ధికి అన్ని తరగతుల రైతులకు సహాయపడుటకు తమ అమూల్యమైన, పవిత్రమైన ఓటుముద్రను మా అభ్యర్థులకిచ్చిన గుర్తుపై వేసి మన అభ్యర్థులుగా అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా వేడుకొనుచున్నాము.

	నియోజకవర్గము	అభ్యర్థి	గుర్తు
జనరల్	నెల్లూరు	గూడూరు భాస్కరరామిరెడ్డి B. Sc.	విమానం
వెనుకబడినకులము	ఇందుకూరుపేట	ఉదతా రామసుబ్బయ్య 10 th class	గంట
జనరల్	సౌత్ ఆములూరు	చిలకూరు సుధీర్‌రెడ్డి	గంట
హరిజన రిజర్వుడు	తోటపల్లిగూడూరు	పూటుకూరు లక్ష్మయ్య INTER	గంట
జనరల్	బ్రహ్మదేవం	దువ్వూరు అనిశేషారెడ్డి	విమానం
జనరల్	ముత్తుకూరు	దువ్వూరు రంగారెడ్డి S. S. L. C.	గంట
గిరిజన రిజర్వుడు	నర్వేపల్లి	ఈగ రమణయ్య	గంట
హరిజన రిజర్వుడు	వెంకటాచలం	కొత్తపల్లి చిన్నయ్య	విమానం
జనరల్	సనుబోలు	దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి	సైకిలు
జనరల్	కసుమూరు	నంబూరు వెంకటయ్య	గంట
వెనుకబడిన కులము	వెల్లంటి	వంకేరు సుబ్బయ్య	గంట

తమ విధేయులు .. కె. వి. సుబ్బారెడ్డి M.L.A., ఎమ్. వెంకటరత్నంనాయుడు M.L.A., సి. వి. శేషారెడ్డి M.L.A.

ఎమ్. హరిశ్చంద్రారెడ్డి మాజీ అధ్యక్షులు భూమి తనఖా బ్యాంకు

ఉదయగిరి

(4 వ పేజీ కొరవ)

'శ్రీరామ' అంటూ ప్రారంభించడంచేత యీ క్రింది కావ్యం 1588-87 నాటిది.

"శ్రీరామ, వ్యక్తిత్వ జయాద్యనేక గుణవిభావ కళావర్ణనీయులు 1588 అగు నేటి వ్యక్తిసంవత్సరమున ఆషాఢశుద్ధ 12 బు శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు శ్రీ రంగనాథులను తిరుమల తిరుపతిగిరి నుండి వేంచేపుచేసి అనేక దండములు పెట్టి.... ఉన్నవిధ్యోగావసము".

ఈ కావ్యంలో ప్రాణమిత్రారి వసంతోత్సవాలు, అంగరంగ వైభోగంతో ఒగ్గ్రామాన్ని దానమిచ్చినట్లువర్ణించబడింది.

1648 నాటి కావ్యం. ఈ వైభవం రెండూ ఆషాఢమున ద్వాదశోదే వ్యక్తిత్వంలం ఒక విశేషం.

వైభవోత్సవాల్ల

రైతుకే ఓటివ్వండి-
రైతు మేలుకోరేప్రతినిధులనుఎన్ను కోండి!

వెల్లూరు సహకార వ్యవసాయాభివృద్ధి (భూమితనఖా) బ్యాంకు ఎన్నికలు సమీపించివాయి. ఎంతోకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికలివి. రైతు శ్రేయోభివృద్ధికి చేయూతనివ్వవలసిన ఈ సహకార సంస్థకు అధికారం దెర విడిపించే తరుణం ఇది. ఈ సమయంలో కొత్తపాలకులుగా ఎన్నికయ్యే డైరెక్టర్లు బ్యాంకు అభివృద్ధికేగాక, రైతు శ్రేయోభివృద్ధికికూడా కృషి చేయవలసిన అవసరం వుంది. రైతు కష్టసుఖములెరిగి, రైతు మేలు కోరగలిగిన ప్రతినిధులు ఎన్నుకైతేనే బ్యాంకుకు భవిష్యత్తు, రైతుకు బలం. రైతుప్రతినిధులు ఎన్నికైనప్పుడే ఈ బ్యాంకు 'వసూలుబ్యాంకు'గా కాక 'అభివృద్ధి బ్యాంకు'గా పురోగమించడానికి అవకాశం కల్గుతుంది.

ఈ మహదాశయంతో బ్యాంకు ఎన్నికలలో పోటి చేయడానికి రైతు ప్రతినిధులము నిలబెట్టినాము. రక


పోలింగు తేది
1981
నవంబరు 6

రకాల కష్టాలతో, కదగండ్లతో కటకటలాడుతున్నరైతుకు చేయూతనిచ్చి, చేరదీసి, సహకారం అందించాలనే ఆలోచనతో, ఆశయంతో ఎన్నికల సమరంలోకి దిగుతున్నాము. అశయమేకాదు, ఆశయాలను ఆచరణలో సఫలీకృతం చేయగల సమర్థులను ప్రతివిధులుగా పోటికి నిలబెట్టినాము. రైతు శ్రేయస్సుతప్ప మరొక దృష్టి దృక్పథం లేని చిత్తశుద్ధిగల అభ్యర్థులు వీరు: రైతు బాగుకోసం రాజకీయ వర్గాతీతంగా పాటుపడగల ప్రతి నిధులు వీరు.

ఈ అభ్యర్థులను గెల్పించి, బ్యాంకు పురోభివృద్ధికి, రైతుల పురోగమనానికి మార్గం సుగమనం చేయవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నాము. రైతు సంస్థకు ఎన్నికయ్యే ప్రతినిధి రైతుగానే వుండాలి. అందుకే రైతుకే ఓటివ్వండి, రైతు మేలుకోరే ప్రతినిధులను ఎన్నుకొనండి.

-రైతు సోదరులు.

వీరే మన అభ్యర్థులు



ఇందుకూరుపేట
గంపల రామసుబ్బయ్య

సౌత్ ఆములూరు
మూలంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముత్తుకూరు
ఎస్. మల్లికార్జునరావు

కనుమూరు
జి. రమణయ్య

తోటపల్లిగూడూరు
ఇంగిలాల రంగయ్య

సర్వేపల్లి
ఆర్. గోపాల్

వెల్లంటి
కె. రాజగోపాల్ B. Com.



నెల్లూరు
అనం వివేకానందరెడ్డి B. A.,

బ్రహ్మదేవి
డి. రవిచంద్రారెడ్డి B. Sc.

మనుబోలు
చిట్టమూరు పద్మనాభరెడ్డి

వెంకటాచలం
వి. రమణయ్య

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipperajuvari Street, Nellore-1 (A. P.)